కొలువుదీరిన గణనాథులు



పూజలు చేస్తున్న ఆర్టీసీ చైర్మన్ సత్యనారాయణ **20**


www.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

పెద్దపల్లి

ఆదివారం ▪ 27-8-2017



20

ఆడబిడ్డలకు
బతుకమ్మ వైనం

- మహిళలకు ఉచితంగా చీరలు
- జిల్లాలో 2,50,974 మందికి ప్రయోజనం
- వచ్చే నెల 18, 19, 20 తేదీల్లో పంపిణీ

ప్రకృతిలో లభించే తీరొక్క పూలతో బతుకమ్మను పేర్చి ఆడపడుచులు ఆడుకుంటారు. తొమ్మిదవ రోజున సద్దుల బతుకమ్మను వైభవంగా జరుపుకుంటారు.. ఈ పండుగలకు ఇంటిల్లిపాది బట్టలను కొనుగోలు చేసి ఆనందోత్సాహాల మధ్య జరుపుకుంటారు. ఈయేడు సెప్టెంబర్ చివరి వారంలో జరుగనున్న బతుకమ్మ పండుగ ప్రత్యేకతను చాటుకోనుంది. నిరుపేద మహిళలకు చేనేత చీరలను పంపిణీ చేసేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. వచ్చే నెల 18, 19, 20 తేదీల్లో రేషన్ షాపుల వద్ద వీటిని పంపిణీ చేయనున్నారు. చీరలు పంపిణీ ప్రకటించడంతో మహిళలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

(ఆంధ్రజ్యోతి, పెద్దపల్లి)

6



పంపిణీకి సిద్ధమవుతున్న చేనేత చీరలు →



ఇంటర్వ్యూ

రికార్డుల
జ్యోతి

- ప్రతిభ ఉన్న వారి కోసమే ఈ ప్రయత్నం
- అవార్డులు, రివార్డులతోనే కళాకారులకు సంతృప్తి
- కూచిపూడిలో డాక్టరేట్ అందుకోవడం సంతోషం
- ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డు ఉమ్మడి జిల్లా కో ఆర్డినేటర్ డాక్టర్ రంగా జ్యోతి

నాట్య ప్రదర్శనలతో పలు అవార్డులు, వండర్ బుక్ ఆఫ్ రికార్డులో చోటు సాధించింది గోదావరిఖనికి చెందిన జ్యోతి. కూచిపూడిలో డాక్టరేట్ పొందిన ఈమె ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డు సంస్థ ఉమ్మడి కరీంనగర్ జిల్లా కో ఆర్డినేటర్‌గా పని చేస్తోంది. పలువురు కళాకారులకు ఇందులో స్థానం కల్పించేందుకు కృషి చేస్తోంది. ఇటీవల వంద నిమిషాలు.. వంద నృత్యాలు, భారీ జాతీయ పతాక ప్రదర్శన అంశాలకు ఇందులో చోటుదక్కాయి. ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డు సంస్థ ఉమ్మడి జిల్లా కో ఆర్డినేటర్ డాక్టర్ రంగ జ్యోతితో 'ఆంధ్రజ్యోతి' ఇంటర్వ్యూ.

◆ గోదావరిఖని

10,11లో

కొత్తపేటలో
విషజ్వరాలు

- ఇద్దరి మృతి
- పలువురి అస్వస్థత
- గ్రామాన్ని సందర్శించిన టీడీపీ జిల్లా అధ్యక్షుడు
- ఐదు లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్



కల్లెపల్లి రాజమ్మ (ఫైల్)

◆ సుల్తానాబాద్

7

రూ.100 కోట్ల పనులకు
అడ్డంకులు

- మొదలు కాని రోడ్ల విస్తరణ
- సీసీరోడ్ల నిర్మాణాల్లోనే అమృత్ పనులు
- కన్సల్టెంట్ల నుంచి అందని డిజైన్లు
- జీఎస్‌టీతో రూపుదిద్దుకొని కొత్త ఎస్ఎస్ఆర్‌లు
- అంచనాల దశ దాటని అభివృద్ధి



నిరుపయోగంగా ఈ షాపింగ్ కాంప్లెక్స్

◆ కోల్‌సిటీ

3

అక్షర దివిటీలు.. అలిశెట్టి కవితలు

● సాహితీవేత్త డాక్టర్ కలువకుంట రామకృష్ణ




నాకు నచ్చిన పుస్తకం

ఆంధ్రజ్యోతి ప్రతినిధి, కరీంనగర్: రెండు దశాబ్దాలకు పైగా సాహిత్య సృజన, బోధనలతో నిరంతర ప్రయాణం చేస్తున్న సాహితీ యాత్రికుడు డాక్టర్ కలువకుంట రామకృష్ణ జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ, పిజికళాశాలలో ప్రిన్సిపాల్‌గా పనిచేస్తున్నారు. డిగ్రీలో ఉండగా సరస్వతీ శతకం రాసిన ఆయన సాహిత్య సాహిత్యం, అక్షర దీపాలు, ప్రేయనా చిరునామా, ఆలోక న, కలువకుంట నానీలు, హరితయా త్ర వంటి పుస్తకాలు రాశారు. రాష్ట్రపతి చేతుల మీదుగా సామాజిక సేవా పురస్కారం పొందిన ఆ యన తెలంగాణ రచయితల సంఘం జిల్లా అధ్యక్షుడిగా ఉన్నా రు. ఇంటర్మీడియట్ పాఠ్య పుస్తకాల రచయితగా, సాహితీవేత్త గా, సమీక్షకుడిగా, విమర్శకుడిగా ఉన్న రామకృష్ణ అలిశెట్టి ప్రభాకర్ కవిత్వంతో పాటు అలిశెట్టి ఏడు కవితా ఖండికల సంపుటి తనకు నచ్చిందంటూ అభిప్రాయాలు ఇలా పంచుకున్నారు.

అలిశెట్టి ప్రభాకర్ జనవరి 12, 1954న జన్మించి అదే తేదీన 1993న మృతి చెందారు. ఆయన రచించిన ఎర్ర పావురాలు, మంటల జెండాలు, చురకలు, రక్తరేఖ, ఎన్నికల ఎండమావి, సంక్షోభ గీతం, సిటీ లైఫ్ వంటి కవిత్వ సంకలనాలను కలిపి ఇటీవల అలిశెట్టి ప్రభాకర్ కవిత పేరుతో పుస్తకాన్ని ప్రచురించారు. సమస్త ప్రజల సమస్యలనే కవితా వస్తువులుగా తీసుకొని సంఘర్షణాత్మక సమకాలీనసమాజాన్ని చిత్రిక పట్టిన పుస్తకమిది. పాలరాతిబొమ్మైనా/పార్లమెంట్ భవనమ్మైనా, వాడు చుడితేనే శ్రీకారం/వాడు కడితేనే ఆకారం అంటూ శ్రమ జీవుల ఔన్నత్యాన్ని ప్రశంసించాడు. పాఠ్యాంశంగా ఈ కవిత రెండు తెలుగు రాష్ట్రాల విద్యార్థులు చదువుకున్నారు. సామ్రాజ్యవాదాన్ని నిరసిస్తూ ఏ దేశం శిరసు మీద/మోపిన/పాదాలైనా/హోదాలైనా సామ్రాజ్యవాదాలేనని సూటిగా కవిత్వ ప్రయోజనాన్ని తెలిపారు. గుండె నిండా బాధ/ కళ్లనిండా నీళ్లున్నప్పుడు/మాట పెగలదు అంటూ ఒక ఉద్వేగ భరిత సన్నివేశంలోకి తీసుకెళ్లాడు. ప్రభాకర్ రాసిన వేశ్య కవిత ప్రపంచ కవిత్వంలోనే ఒక విశిష్ట స్థానం పొందింది. తను శవమై/ఒకరికి వశమై/ తనువు పుండై/ ఒకరికి పండై/ఎప్పుడూ ఎడైరా ఎందరికో ఒయాసిస్సై అంటూ శవం - వశం, పండు - పుండు వంటి చిన్న పదాల మార్పుతో నిప్పుకణికల్ని విసిరాడు. అసామాన్యంగా ప్రశ్నించే తత్వాన్ని ఈనాటి యువ కవులు అలిశెట్టి అక్షరం స్ఫూర్తిగా మలచుకోవాలి. బాధలే ముడి సరుకుగా కవిత్వం చిన్న అక్షరాల్లో తుపాకీ తూటాల్లా పేల్చిన అక్షర శతఘ్ని అలిశెట్టి. న్యాయాన్ని ఏకీలు కాకీలు/ విరగ్గొట్టుగల వాడే వకీలు అంటాడు. అలిశెట్టి సిటీలైఫ్ ఆంధ్రజ్యోతిలో వరుసగా ప్రచురితమైన మినీ కవితల సమాహారం. మర ణం నా చివరి చరణం కాదు అంటూ మరణించే దాకా కవిత్వా న్ని ధారలుగా కుమ్మరించి హఠాత్తుగా వెళ్లిపోయిన అలిశెట్టి కవిత్వం అజరామరం. మానవీయ విలువలకు చైతన్యానికి, సగటు జీవి ఎండిన డొక్కలను కవిత్వీకరించి మార్పు కోసం పరితపించిన ప్రభాకర్ కవిత్వాన్ని ప్రతి ఒక్కరూ తప్పక చదవాలి.



అలిశెట్టి ప్రభాకర్ కవితా సంపుటి



ముక్కుకు అందం ముక్కెర









ఆదివారం ప్రత్యేకం

హుజూరాబాద్ టౌన్: ఈతరం అమ్మాయి లు లిపిస్టిక్, నెయిల్ పాలిష్, మేకప్‌లతోపాటు ఇంకా తమ అందానికి మెరుగులు దిద్దుకోవడానికి ముక్కు పుడకలను ధరిస్తున్నారు. ఒకప్పుడు గ్రామీణ ప్రాంతాల వారే ఎక్కువగా పెట్టుకునే ఈ సంస్కృతి ఇప్పుడు పట్టణాలలో కూడా అధికమవుతుంది. ఒకప్పుడు ముక్కు పుడక పెట్టుకోవడానికి నామోషీగా ఫీలయ్యే అమ్మాయిలు ఈ రోజు రకరకాల డిజైన్లవి ధరిస్తున్నా రు. అమ్మమ్మలు, నానమ్మలు ముక్కుపుడక పెట్టుకొని కనబడే వారు. దశాబ్దం క్రితం వరకు ముక్కుపుల్లలు అంటే ముక్కెర పెళ్లిళ్ల సందర్భంగా ధరించేవారు. ఇప్పుడు ముక్కు పుల్ల పెట్టుకోవడం అందులో రకరకాల డిజైన్లతో ధరించడం ఫ్యాషనైంది. చిన్నప్పుడు ముక్కు కుట్టించుకోవడానికి ఇష్టపడని అమ్మాయి లు ఇప్పుడు కుట్టించుకుంటున్నారు. కళాశాలలకు వెళ్లే యువతులతో పాటు మధ్య వయస్కులు కూడా ముక్కు పుల్లలు ధరి స్తున్నారు. మహిళల ఆసక్తి మేరకు వ్యాపారులు కూడా రకరకాల డిజైన్లతో కూడిన మక్కు పుడకలను అందుబాటులో ఉంచుతున్నారు. ఒకరాయిలేదా ఎక్కువ సంఖ్య రాళ్లతో పొదగబడిన ముత్యాలు, ఎనామిల్ రంగులతో గల రాళ్లు పొదిగిన ముక్కు పుల్లలు, పువ్వులు, ఆకులు, గుండ్రంగా ఉండే డిజైన్లతో పాటు రకరకాల డిజైన్లలోఅందుబాటులోఉన్నాయి.ఎవరి స్థాయికి తగ్గట్టుగా వారుకొనుగోలు చేయడానికిసిల్వర్,గోల్డ్, ప్లాటినం, డైమండ్‌లలో కూడా లభిస్తున్నాయి. పెళ్లిళ్లలోవధువుతో పాటు ఇతర యువతు లు,మహిళ లుదరిస్తు న్నారు.ఏదేమైనా'ఓల్డ్ఈజ్‌గోల్డ్' అన్నట్లు నాటి ఫ్యాషనే నేడు యూత్ ఇష్టపడుతున్నారు.



ఫ్యాషన్‌గా ఉంటుందని...

● అనూష, డిగ్రీ విద్యార్థిని

ఫ్యాషన్‌గా ఉంటుందని పదో తరగతి నుంచి ముక్కు పుడకను ధరిస్తున్నాను. గతంలో ఇష్టపడకపోయిన ఇప్పుడు అదే ఫ్యాషన్‌గా మారింది. సినిమాల్లో, టీవీ సీరియల్స్‌లో కూడా ఎక్కువ శాతం మహిళలుముక్కు పుడక ధరిస్తున్నారు.



ముక్కు పుడక ధరించడం ఇష్టం

● సమ్రీన్, డిగ్రీ విద్యార్థిని

8వ తరగతి నుంచి ముక్కు పుడకను ధరిస్తున్నాను. ముక్కు పుడక ముక్కుకు లేకపోవడంతో బోసిపోయినట్లు ఉంటుంది. తోటి స్నేహితులు ముక్కు పుల్ల ధరిస్తున్నారు. వారిలాగే ధరించాలని నాకు కూడా ఉంది.



సంప్రదాయ బద్ధంగా ముక్కు పుడక ధరిస్తున్నాను

● సింధుజ, డిగ్రీ విద్యార్థిని

తల్లిదండ్రులు చిన్నప్పుడు ముక్కుకు రంధ్రాలు చేయించారు. నాకు ఊహ తెలిసినప్పట్నుంచి ముక్కు పుడకను ధరిస్తున్నాను. చిన్నప్పుడు మామూలుగా ఉన్న ముక్కు పుడక ఇప్పుడు ఫ్యాషన్ అయ్యింది. దీన్ని ధరించడమంటే చాలా హ్యాపీ.

వేములవాడ ఆలయ సమాచారం

నేడు, రేపు లఘుదర్శనం

వేములవాడ : వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామి వారి దేవస్థానంలో ఆది, సోమవారాలలో లఘుదర్శనం అమలు చేయనున్నారు. భక్తుల రద్దీ పెరిగే అవకాశం ఉన్నందున రెండు రోజుల పాటు గర్భాలయంలోకి ప్రవేశం నిలిపివేసి లఘుదర్శనం అమలు చేయాలని నిర్ణయించినట్లు ఆలయ ఈవో దూస రాజేశ్వర్ ఒక ప్రకటనలో తెలిపారు.



వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామి దేవస్థానంలో 27వ తేదీ ఆదివారం నాడు నిర్వహించనున్న పూజల వివరాలు..

ఉ.3-45 మంగళవాయిద్యాలు
ఉ.4-00 సుప్రభాతం
ఉ.5-00 ప్రాతఃకాల పూజ
ఉ.6-00 శ్రీస్వామివారి సర్వదర్శనం (లఘుదర్శనం)
ఉ.11-45 శ్రీస్వామివారికి మహానివేదన (దర్శనం లేదు)
మ.12-30 శ్రీస్వామివారి సర్వదర్శనం (లఘుదర్శనం)
సా.6-00 ప్రదోశపూజ (లఘు దర్శనం)
సా.7-00 శ్రీస్వామివారి సర్వదర్శనం (లఘుదర్శనం)
రా.9-00 శ్రీస్వామివారి నిశిపూజ (లఘుదర్శనం)
రా.10-00 శ్రీస్వామివారి పవళింపు సేవ (దర్శనం లేదు)

పెన్షన్ ప్రభుత్వ ఉద్యోగుల హక్కు

● దారం శ్రీనివాస్‌రెడ్డి, ఆడిట్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర సహాధ్యక్షుడు

సుభాష్‌నగర్: 1-9-2004 నుంచి ఉద్యోగాలు పొందిన రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు పెన్షన్ సౌకర్యం లేదు. పెన్షన్ అనేది ఉద్యోగుల హక్కు. సుప్రీంకోర్టు పెన్షన్ ఉద్యోగుల హక్కు అని ఏనాడో తీర్పు నిచ్చింది. 1-9-2004కు ముందు ఉద్యోగాలు పొందిన వారి పెన్షన్, గ్రాడ్యూటీ ప్రభుత్వం నిర్ణయిస్తుంది. తర్వాత ఉద్యోగం పొందిన వారి పెన్షన్ షేర్ మార్కెట్‌పై ఆధారపడి ఉంటుంది. సీపీఎస్ పరిధిలోకి వచ్చే ఉద్యోగుల పే డీఏ నుంచి 10 శాతం నగదుతో పాటు పది శా తం నగదు కలిపి వివిధ సంస్థల్లో మదుపు చేస్తోంది. ఈ విధానంపై ప్రభుత్వం ఎలాంటి భరోసా ఇవ్వ డం లేదు. ఈ ఉద్యోగులకు ప్రాన్ (పర్మినెంట్ రిటైర్డ్‌మెంట్ అకౌంట్ నంబర్) ను ప్రభుత్వం కేటాయించింది. ఈ ఖాతాలో 20 శాతం జమ అవుతుంది. దీ నికి సంబంధించిన స్టేట్‌మెంట్ ఉద్యోగికి అందుతుంది. ఉదాహరణకు సీపీఎస్ పరిధిలోకి వచ్చే ఉద్యోగి విధుల్లోకి చేరిన 5 సంవత్సరాల తర్వాత నుంచి ప్రాన్‌కార్డును జారీ చేశారు. 5 సంవత్సరాలకు సంబంధించిన డబ్బుఎంత జ మయిందనేది ఇంత వరకు ప్రభుత్వం స్పష్టం చేయడం లేదు.ఇలాంటి భద్రత, భరోసా లేని సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి.



ఉద్యోగి వాయిస్

రూ.100 కోట్ల పనులకు అడ్డంకులు

● మొదలు కాని రోడ్ల విస్తరణ
● సీసీ రోడ్ల నిర్మాణాల ప్రాంతంలోనే అమృత్ పైపులైన్ పనులు

కోల్‌సిటీ: రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ సమగ్రాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన వంద కోట్లతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు అడ్డంకులు తొలగడం లేదు. ఎమ్మెల్యే, మేయర్ ఎవరికి వారుగా సమీక్షలు నిర్వహించి పనులు త్వరగా పూర్తి చేయాలని వివిధ శాఖల అధికారులను ఆదేశిస్తున్నా ముందుకు సాగడం లేదు. క్షేత్రస్థాయిలో పనుల ప్రారంభానికే సమస్యలు ఎదురవుతున్నాయి. పలు పనుల విషయంలో స్పష్టత రావడం లేదు. భవన నిర్మాణాలు, మార్కెట్ల అభివృద్ధి పనులకు కన్సల్టెంట్ల నుంచి ఇప్పటికీ డిజైన్లు అందలేదు. దీనికి తోడు ప్రతిపాదిత సీసీ రోడ్ల నిర్మాణాల ప్రాంతంలోనే అమృత్ పనులున్నాయి. అమృత్ పనులు పూర్తయిన తరువాతే రోడ్ల నిర్మాణం జరుపాల్సి ఉంది. ఆగస్టులో టెండర్లు పూర్తి కావాలని లక్ష్యంగా పెట్టుకున్నా అంచనాల దశ కూడా దాటడం లేదు.

రామగుండం కార్పొరేషన్‌లో 2015-16 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి అభివృద్ధి పనులకు రాష్ట్ర ప్రభుత్వం రూ.100కోట్లు కేటాయించింది. ఈ నిధులతో కార్పొరేషన్ పరిధిలో షాపింగ్ కాంప్లెక్స్‌ల నిర్మాణం, మార్కెట్ల అభివృద్ధి, డ్రైన్‌ల నిర్మాణం, సీవరేజ్ వ్యవస్థ, పార్కుల అభివృద్ధి, కమ్యూనిటీహాల్స్ నిర్మాణాలను ప్రతిపాదించారు. కార్పొరేషన్ పరిధిలో ప్రధాన రహదారులను ఈ నిధులతో పూర్తి చేయాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. ఎమ్మెల్యేలు, మేయర్ల మధ్య విభేదాలు, వివాదాలతో పనులు చేయించే విషయంలో పలు మున్సిపల్ కార్పొరేషన్లలో జాప్యత ఏర్పడింది. దీనిపై జూలై 10న మంత్రి కేటీఆర్ హైదరాబాద్‌లో సమీక్షా సమావేశం నిర్వహించి అభివృద్ధి పనుల బాధ్యతను ఆర్‌అండ్‌బీ, ప్రజారోగ్యశాఖ, ఇతర శాఖలకు అప్పగించేలా ఆదేశాలు ఇచ్చారు. ఇందు కోసం ఒక ఎగ్జిక్యూటివ్ కమిటీని కూడా ఏర్పాటు



ఆధునికీకరణ జరుగాల్సిన డ్రైన్లు

చేశారు. కలెక్టర్ అధ్యక్షతన ఎంపీ, శాసనసభ్యుడు సోమారపు సత్యనారాయణ, మేయర్ కొంకటి లక్ష్మీనారాయణ, ప్రజారోగ్యశాఖ ఈఈ భద్రయ్య, రామగుండం ఎస్ఈ మల్లికార్జునుడు సభ్యులుగా ఉండగా కమిషనర్ కన్వీనర్‌గా వ్యవహరిస్తారు.

మూడు శాఖల ఆధ్వర్యంలో పనులు..

రామగుండం కార్పొరేషన్‌లో రూ.100కోట్లతో 60అభివృద్ధి పనులను చేపట్టనున్నారు. ఆర్‌అండ్‌బీ, ప్రజారోగ్యశాఖ, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్‌లకు బాధ్యతలు అప్పగించారు. ఆర్‌అండ్‌బీకి రోడ్లు, కూడళ్ల అభివృద్ధి, బస్‌షెల్టర్లు, కమ్యూనిటీహాల్స్ నిర్మాణాలు, ఐడీఎస్ఎంటీ షాపింగ్ కాంప్లెక్స్ అభివృద్ధి, డ్రైన్ల నిర్మాణ బాధ్యతలను అప్పగించారు. రూ.48కోట్లతో 39 పనులు ఆర్‌అండ్‌బీకి అప్పగించారు. ప్రజారోగ్యశాఖకు జీరో డిశ్చార్జ్ సీవరేజ్ వ్యవస్థ, ఫుట్‌పాత్‌లు, జంక్షన్ల అభివృద్ధి, 24గంటల మంచినీటి సరఫరా, డ్రైన్ల అభివృద్ధి, సాలిడ్‌వేస్ట్‌మేనేజ్‌మెంట్ రీసైక్లింగ్ తదితర పనులు అప్పగించారు. ప్రజారోగ్యశాఖకు రూ.34కోట్లతో 14పనులను అప్పగించారు. రామగుండం మున్సిపల్ కార్పొరేషన్‌కు రూ.3.78కోట్ల పనులను మాత్రమే అప్పగించారు. రూ.14కోట్లతో ఓల్డ్ మున్సిపల్ ఆఫీస్‌లో కమర్షియల్ కాంప్లెక్స్ మల్టీలెవల్ పార్కింగ్ వ్యవస్థను అభివృద్ధి చేయాలని నిర్ణయించగా ఆ పనులను ఏ శాఖకు అప్పగించలేదు.

విస్తరణ పూర్తయితేనే రోడ్ల నిర్మాణం

రామగుండం మున్సిపల్ కార్పొరేషన్‌లో రూ.100కోట్ల నిధుల్లో మెజార్టీ నిధులు ముఖ్యమైన రోడ్ల అభివృద్ధికి ప్రతిపాదించారు. రహదారులను80అడుగులుగా విస్తరించడం, డివైడర్లు, సెంట్రల్ లైటింగ్‌లు అభివృద్ధి చేయాలని నిర్ణయించారు. ప్రస్తుతం ఈ ప్రతిపాదించిన రహదారుల నిర్మాణాల్లో 80శాతం రోడ్ల విస్తరణ జరుపాల్సి ఉంది. ఆర్‌అండ్‌బీ ఆధ్వర్యంలో ఈ రోడ్ల నిర్మాణం జరుపుతారు. మున్సిపల్ కార్పొరేషన్ రోడ్ల విస్తరణ చేస్తేనే ఆర్‌అండ్‌బీ రోడ్డు నిర్మించాల్సి ఉంది. రాజేష్ థియేటర్ - ఇందిరానగర్ రహదారిలో మాత్రమే విస్తరణ జరిగింది. రాజేష్ థియేటర్ వద్ద ఒక వాణిజ్య భవనం అడ్డంకిగా ఉంది. ఈ రహదారిని రూ.2.89కోట్లతో సీసీ రోడ్డు నిర్మిస్తారు. అలాగే కళ్యాణ్‌నగర్ చౌరస్తా నుంచి అడ్డగుంటపల్లి, కళ్యాణ్‌నగర్ చౌరస్తా నుంచి రమేష్‌నగర్ తదితర ప్రాంతాల్లో రోడ్లను విస్తరించాల్సి ఉంది. అలాగే రాజీవ్ రహదారి నుంచి పీజీ సెంటర్ మీదుగా మల్కాపూర్ మినీ ట్యాంకు బండ్ వరకు రోడ్డ విస్తరణ ప్రతిపాదించారు. ఇందుకుగాను పీజీ సెంటర్ నుంచి రోడ్లు వేయాల్సి ఉంది. ప్రతిపాదిత స్థలాన్ని మున్సిపల్ కార్పొరేషన్‌కు ఉన్నత విద్యాశాఖ అప్పగించాల్సి ఉంది.

అమృత్ పనులు అడ్డంకిగా మారే అవకాశం

రామగుండం మున్సిపల్ కార్పొరేషన్‌లో అమృత్ పథకం కింద మంచినీటి వ్యవస్థ అభివృద్ధికి రూ.89కోట్లు కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసింది. ఇందుకు సంబంధించి టెండర్ల ప్రక్రియ పూర్తయ్యింది. ఎల్‌అండ్‌టీ సంస్థకు ఈ పనులు అప్పగించారు. కార్పొరేషన్‌లోని చాలా ప్రాంతాల్లో రోడ్ల అభివృద్ధిని ప్రతిపాదించిన ప్రాంతాల్లో అభివృద్ధి పైప్‌లైన్ పనులు చేయాల్సి ఉంది. గతంలో రోడ్ల వెంట ఉన్న పంపింగ్ మెయిన్‌లను, డిస్ట్రిబ్యూషన్ లైన్లను అమృత్‌లో మార్చాల్సి ఉంటుంది. అమృత్ పనులు పూర్తయితేనే ఆ ప్రాంతంలో రోడ్ల నిర్మాణం జరిగే అవకాశం ఉంది.

ప్రజారోగ్యశాఖ పనుల్లో స్పష్టత కరువు

రూ.100కోట్లతో చేపట్టనున్న అభివృద్ధి పనుల్లో ప్రజారోగ్యశాఖకు అప్పగించిన పనుల్లో స్పష్టత లోపించింది. ముఖ్యంగా రూ.12కోట్లతో డిశ్చార్జ్ సీవరేజ్ వ్యవస్థ అభివృద్ధి, స్ట్రామ్ వాటర్ డ్రైన్ల నిర్మాణాలు, స్లాటర్‌హౌస్ రీమోడలింగ్, ఫుట్‌పాత్‌ల అభివృద్ధి, తదితర పనుల్లో స్పష్టత లేదు. ప్రస్తుత నాలాల్లోనే పైప్‌లైన్లు వేసుకుంటూ సీవరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్‌ల వద్ద కలుపాలని ప్రతిపాదించారు. స్లాటర్ హౌస్‌ను ఇప్పటికీ వినియోగంలోకి తీసుకురాలేదు. స్లాటర్ హౌస్‌కు సరైన రహదారి కూడా లేదు. కూరగాయల మార్కెట్‌ను రీమోడలింగ్ చేయాలని ప్రతిపాదిస్తున్నారు. ఇందులో భిన్నాభిప్రాయాలు ఉన్నాయి. ముఖ్యంగా ప్రజారోగ్యశాఖ పనులకు కన్సల్టెంట్ల డిజైన్లు, డ్రాయింగ్‌లే ప్రధానం కానున్నాయి. కానీ కన్సలెంట్ల నుంచి కార్పొరేషన్‌కు డిజైన్లు ఇప్పటికీ అందలేదు.

అంచనాలు రూపొందించడంలో జాప్యం

అభివృద్ధి పనులకు 2017-18 ఎస్ఎస్ఆర్ ప్రకారం అంచనాలు రూపొందించాల్సి ఉంది. కొత్తగా అమలులోకి వచ్చిన జీఎస్‌టీకి సంబంధించి స్పష్టత లేకపోవడంతో బోర్డ్ ఆఫ్ చీఫ్ ఇంజనీర్స్ కొత్త ఎస్ఎస్ఆర్‌ను ప్రకటించలేదు. దీంతో సంబంధిత శాఖలు అంచనాలు రూపొందించడంలో జాప్యం జరుగుతోంది. రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఇటీవల 3.78కోట్ల పనుల్లో నుంచి రూ.1.78కోట్ల పనులకు టెండర్లు పిలిచింది. పాత ఎస్ఎస్ఆర్‌లపైనే టెండర్లను ఆహ్వానించారు. జీఎస్‌టీ సమస్య పరిష్కారం అయితే మళ్లీ సంబంధిత పనులకు అదనపు అంచనాలను జోడించాల్సి ఉంటుంది. రామగుండం మున్సిపల్ కార్పొరేషన్‌లో రూ.100కోట్ల అభివృద్ధి పనులకు సంబంధించి ఆగస్టు నెలలో టెండర్ల ప్రక్రియ పూర్తి చేయాలని, సెప్టెంబర్ నుంచి పనులు ప్రారంభించాలని మంత్రి కేటీఆర్ ఆదేశించారు. కార్పొరేషన్‌కు శాఖల మధ్య సమన్వయమే ప్రధానం కానుంది. 2017-18ఆర్థిక సంఘంకు సంబంధించి ప్రభుత్వం మంజూరు చేసిన మరో రూ.100కోట్లకు పనులకు ప్రతిపాదనలు చేయడంలో మున్సిపల్ కార్పొరేషన్ యంత్రాంగం బిజీగా ఉంది. ఈ సారి డివిజన్‌లలో పనులను ప్రతిపాదిస్తున్నారు. గతంలో మంజూరైన రూ.100కోట్ల పనులు పూర్తి చేస్తే కానీ కొత్త నిధులు విడుదలయ్యే అవకాశం లేదు. పనులను ప్రారంభించడమే ప్రధాన సమస్యగా మారింది.

పేకాటరాయుళ్ల అరెస్ట్

యైటింక్లయిన్‌కాలనీ : గోదావరిఖని టూటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం రాత్రి ఐదుగురు పేకాట రాయుళ్లను పోలీసులు అరెస్ట్ చేశారు. గంగానగర్ బ్రిడ్జి వద్ద పెట్రోల్‌బంక్ సమీపంలో పేకాట ఆడుతున్నారనే సమాచారం మేరకు ఎస్సైలు వెంకటేశ్వర్, మధుసూధన్ సిబ్బందితో కలసి దాడి చేయగా పేకాట ఆడుతూ ఐదుగురు వ్యక్తులు పట్టుబడ్డారు. పట్టుబడిన వారిలో ఎస్‌డీ అజాం, సలివేరి రమేష్, నక్క సతీష్, ఎస్‌కే బాబు, పిట్టల కిరణ్‌కుమార్‌ను అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు. వీరి వద్ద నుంచి 2,26,200 రూపాయల నగదు స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు ఐదుగురిపై కేసు నమోదు చేసినట్టు పోలీసులు తెలిపారు.

కేసులు ఎత్తివేయాలని ఆందోళన

పెద్దపల్లి టౌన్ : రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని కోరుతూ శనివారం పట్టణంలోని గాంధీ విగ్రహం ఎదుట యూత్ కాంగ్రెస్ పార్లమెంట్ అధ్యక్షుడు మంథని నర్సింగ్ ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాజెక్టులపై చేపట్టిన సర్వేలో భూమి కోల్పోయిన రైతులకు పరిహారం ఇవ్వాలని కార్యక్రమానికి వస్తే టీఆర్ఎస్ నాయకులు అడ్డుకొని రైతులు, కాంగ్రెస్ కార్యకర్తలపై దాడిచేయడం సిగ్గు చేటన్నారు. పీసీసీ సభ్యుడు ఈర్ల కొమురయ్య, అంతటి అన్నయ్యగౌడ్, సురేష్‌గౌడ్, యాట మల్లారెడ్డి, బండారి సునీల్‌గౌడ్, వేముల రాంమూర్తి, యూత్ కాంగ్రెస్ నాయకులు కడార్ల శ్రీనివాస్, గంగుల సంతోష్, జయేదవ్, కోల అనిల్, రాజ్‌కుమార్ యాదవ్, కుంభం సంతోష్, సతీష్, రామస్వామి, రవీందర్, అనిల్, సందీప్, శ్రీనివాస్, ఫయాజ్, జాహెద్, శ్రీకాంత్, సన్ని, పెద్దన్న పాల్గొన్నారు.



నిరసన తెలుపుతున్న కాంగ్రెస్ నాయకులు

గణపతి మండపాలను సందర్శించిన సీఐ

అంతర్గాం: రామగుండం పట్టణం, మండలంలోని గణపతి విగ్రహాలను శనివారం రాత్రి రామగుండం సీఐ వాసుదేవరావు, అంతర్గాం ఎస్‌ఐ ప్రమోద్‌రెడ్డి సందర్శించారు. గణపతి మండపాల నిర్వాహకులకు నియమనిబంధనలను సీఐ వాసుదేవరావు గుర్తుచేశారు. ప్రశాంత వాతావరణంలో నిమజ్జన కార్యక్రమం నిర్వహించాలని, మండపాల వద్ద రాత్రి వేళల్లో తప్పని సరిగా కాపాలా ఉండాలని, అనుమానం కలిగితే తమకు సమాచారం ఇవ్వాలని బాలమిత్రమండలి నిర్వాహకులను కోరారు.

ఎన్టీపీసీ బూడిద బంగారం..!

- సిమెంట్ సంబంధ పరిశ్రమలకు ముడి సరుకుగా వినియోగం
- 100 శాతం ఎన్టీపీసీ బూడిద వినియోగానికి చర్యలు
- బూడిద వినియోగంపై వర్క్‌షాప్‌లో ఎన్టీపీసీ దూబే



వర్క్‌షాప్‌లో ప్రసంగిస్తున్న ఎన్టీపీసీ ఈడీ దూబే

జ్యోతినగర్: ఒకప్పుడు వృథా వస్తువుగా ఉన్న రామగుండం ఎన్టీపీసీ బూడిద నేడు బంగారం అంత విలువైనదిగా తయారైందని, ఎన్టీపీసీ బూడిదను సిమెంటు ఫ్యాక్టరీలు, బ్రిక్స్ తదితర నిర్మాణ రంగంలో ముడి సరుకుగా విరివిగా వినియోగిస్తున్నారని ఆ ప్రాజెక్టు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ దిలీప్ కుమార్ దూబే పేర్కొన్నారు. శనివారం ఎన్టీపీసీ ఈడీసీ మిలీనియం హాలులో బూడిద వినియోగం (ఫ్లైయాష్ యుటిలైజేషన్)పై నిర్వహించిన వర్క్‌షాప్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ప్రస్తుత పరిస్థితుల్లో థర్మల్ విద్యుత్ కేంద్రాల బూడిదకు విలువ పెరిగిందని, నిర్మాణ రంగ మార్కెట్‌లో మంచి గిరాకి ఉందన్నారు. రామగుండం ఎన్టీపీసీలో ఈ ఆర్థిక సంవత్సరం మొదటి నాలుగు నెలల్లో (ఏప్రిల్ నుంచి జులై) 105 శాతం బూడిదను వినియోగంలోకి తెచ్చామని, ఇదొక రికార్డని ఆయన తెలిపారు. గత ఆర్థిక సంవత్సరంలో 94 శాతం బూడిదను వినియోగించామని, ఈ ఫైనాన్షియల్ ఇయర్‌లో కూడా అదే శాతాన్ని కొనసాగించేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. నూరు శాతం బూడిదను వినియోగంలోకి తేవడంలో ప్రధానంగా సంబంధిత ఏజెన్సీలు, నిర్మాణ రంగ కంపెనీల కృషి ఎంతో ఉందన్నారు. సిమెంటు కంపెనీలు కాకుండా బూడిద ఇటుకల తయారీ, ఇతర ఉపకరణాల తయారీ సంస్థలకు వారు ఆశించిన రీతిలో బూడిదను సరఫరా చేస్తున్నామని ఈడీ తెలిపారు. చిన్నతరహా పరిశ్రమల జాబితాలో ఉండే బ్రిక్స్ తయారీ కేంద్రాలకు ఉచితంగా బూడిదను అందిస్తున్నామని తెలిపారు. బ్రిక్స్ తయారీదారులకు అన్ని విధాల సహకారాన్ని అందజేస్తామని ఈడీ దూబే హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఫారెస్ట్ ఫ్రెష్ హైడ్రాలిక్స్ సంస్థ మేనేజర్ అతుల్‌కుమార్ సింఘ్ బూడిద వినియోగంపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. ఈఎంజీ ఆధ్వర్యంలో జరిగిన వర్క్‌షాప్‌లో జీఎంలు రవీంద్ర, జైన్, ఎం.ఎన్.ప్రసాద్, పి.కె.లాడ్, రాజీవ్ గుప్తా, సీఎంవో డాక్టర్ సస్మితా డ్యాష్, అధికారులు, పరిశ్రమల యజమానులు పాల్గొన్నారు.

పెండింగ్ సీఎంపీఎఫ్ బకాయిలు చెల్లించాలి

- మేరుగు రాజయ్య

గోదావరిఖని: సింగరేణిలో పనిచేసిన పదవీవిరమణ పొందిన కార్మికులకు ఆర్‌జీ-3 డివిజన్ పరిధిలోనే రూ.2.11కోట్ల సీఎంపీఎఫ్ బకాయిలను వెంటనే చెల్లించాలని, ఇందు కోసం డైరెక్టర్(పా), సీఎంపీఎఫ్ రీజినల్ కమిషనర్ జోక్యం చేసుకోవాలని ఏఐటీయూసీ కేంద్ర కార్యదర్శి మేరుగు రాజయ్య ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. సీఎంపీఎఫ్, మిసిలెన్సీయస్ ప్రొవిజన్ యాక్ట్ 1948 ప్రకారం పదవీ విరమణ పొందిన మూడు నెలల్లోపు సీఎంపీఎఫ్ డబ్బులు చెల్లించాల్సి ఉండగా ఏళ్లకు ఏళ్లుగా పెండింగ్‌లో పెట్టడం చట్ట విరుద్ధమన్నారు. సమాచార హక్కు చట్టం కింద దరఖాస్తు చేస్తే ఆర్‌జీ-3 పరిధిలోని అన్నీ గనులు, డిపార్ట్‌మెంట్లలో రిటైర్డ్ అయిన కార్మికులకు జనవరి 2014 నుంచి జూన్ 2017వరకు 2459మంది రిటైర్డ్, మెడికల్ అన్‌ఫిట్ కార్మికులకు రూ. 2,11,52,346 ఇంకా చెల్లించాల్సి ఉందని తేలిందన్నారు. వెంటనే యాజమాన్యం బకాయిలను చెల్లించాలని మేరుగు రాజయ్య డిమాండ్ చేశారు.

ఏపీ తెలంగాణ విభజన ప్రక్రియ తేల్చాలి

టీఎస్ జెన్‌కో ఇంజనీర్ల నిరసన ధర్నా


బీ థర్మల్ గేట్ ఎదుట నిరసన తెలుపుతున్న ఇంజనీర్లు

అంతర్గాం: ఏపీ, తెలంగాణ విభజన ప్రక్రియ తేల్చాలని, ఇటవల ఇచ్చిన ప్రమోషన్లను వెనక్కి తీసుకోవాలని టీఎస్‌జెన్‌కో పవర్ ఇంజనీర్స్ అసోసియేషన్ బ్రాంచ్ సెక్రటరీ పీ.అనీల్ డిమాండ్ చేశారు. శనివారం రామగుండం బీ థర్మల్ మెయిన్ గేట్ ఎదుట నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన ధర్నా అనంతరం మాట్లాడారు. ఏపీ ఇంజనీర్లకు ప్రమోషన్లు ఇవ్వరాదని, ఉద్యోగుల భవిజన వరకు ఎలాంటి ప్రకియకు పూనుకోరాదని, తమ డిమాండ్ల సాధన కోసం తదుపరి ఆందోళనకు సిద్ధంగా ఉన్నామని అనీల్ అన్నారు. ఈ నిరసనలో డీఈ శంకరయ్య, కిరణ్‌కుమార్, శ్రద్ధానంద, రాజేందర్, ఉదయ్‌కుమార్, పల్లవి పాల్గొన్నారు.

'మెరుగైన ఒప్పందానికి కృషి'


గేట్ మీటింగ్‌లో మాట్లాడుతున్న యాదగిరి సత్తయ్య

గోదావరిఖని: సింగరేణి కార్మికులకు మెరుగైన ఒప్పందం సాధించేందుకు హెచ్‌ఎం ఎస్ కృషి చేస్తుందని ఆ యూనియన్ కేంద్ర ఉపాధ్యక్షుడు యాదగిరి సత్తయ్య అన్నారు. శనివారం ఆర్‌జీ-1 జీడీకే5వ గనిపై గేట్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సత్తయ్య మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా బొగ్గుగని కార్మికులకు 10వ వేజ్‌బోర్డు ఒప్పందాలు సాధించడంలో తాము పెద్దన్న పాత్రపోషిస్తున్నామని, 24, 25తేదీల్లో జరిగిన చర్చల్లో 20శాతం పిట్‌మెంట్, కోల్ ఫీల్డ్ అలవెన్సు 4శాతం 01.07.2016 నుంచి చెల్లించేందుకు అవగాహన కుదిరిందని, ఈనెల చివరిలోపు పూర్తి స్థాయి ఒప్పందం జరుగుతుందని చెప్పారు. సమావేశంలో నాయకులు శంకరయ్య, శ్రీనివాస్, శంకర్‌రెడ్డి, శంకర్, శ్రీనివాస్, రాంరెడ్డి, మల్లయ్య, మల్లేష్ పాల్గొన్నారు.

ఎన్టీపీసీలో హరి యూనియన్ సంబరాలు


ఎన్టీపీసీలో మిఠాయిలు తినిపిస్తున్న నాయకులు

జ్యోతినగర్: కేశోరాం ఉద్యోగుల గర్తింపు సంఘం ఎన్నికలలో కౌశిక హరి ప్యానల్ ఘన విజయం సాధించడంపై శనివారం ఎన్టీపీసీలో ఆ యూనియన్ నాయకులు సంబరాలు చేసుకున్నారు. గోదావరి ఏరియా ఎన్టీపీసీ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో జరిగిన లేబర్ గేటు వద్ద జరిగిన కార్యక్రమంలో యూనియన్ నాయకులు మిఠాయిలు పంచిపెట్టి బాణా సంచా కాల్చారు. ఎన్టీపీసీలో కూడా కాంట్రాక్టు కార్మిక సంఘాలకు గుర్తింపు ఎన్నికలను త్వరగా నిర్వహించాలని యూనియన్ నాయకులు అహ్మద్ బాబ, రాజమల్లయ్య, తదితరులు డిమాండ్ చేశారు.

లక్ష్మీనగర్‌లో..

లక్ష్మీనగర్ కార్మిక సంఘం ఎన్నికల్లో బీజేపీ నాయకుడు కౌశిక హరి విజయం సాధించడంపై ఆ పార్టీ శ్రేణులు సం బురాలు జరుపుకున్నారు. శనివారం గోదావరిఖని కళ్యాణ్‌చౌరస్తాలో ఆ పార్టీ నాయకులు బాణాసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ కౌశిక హరి నిరంతర కార్మికుల శ్రేయస్సుకో సం పాటుపడుతున్నామన్నారు గెలిపించిన కార్మికులకు కృ తజ్ఞతలు తెలిపారు. పార్టీ నాయకులు బాలరాజ్‌కుమార్ ఆ ధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో నాయకులు పో షం, డీ వాసు, రమేష్, సమ్మన్న, శ్రీధర్, వినయ్, రాజేందర్, మహేందర్, గౌస్, శ్రీను, శ్రావణ్, రాంచందర్ పాల్గొన్నారు.

పాలకుర్తిలో..

పాలకుర్తి: ఎన్నికల్లో తనను గెలిపించినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ శనివారం బీజేపీ నాయకుడు, కార్మిక సంఘం అధ్యక్షుడు కౌశిక హరి, ప్రధాన కార్యదర్శి తోడేటి రవికుమార్ కార్మికులను కలిశారు. కంపెనీకి చెందిన సిమెంట్ ఫ్యాక్టరీ, పవర్‌ప్లాంట్, మైన్స్ విభాగంలో కార్మికులతో మాట్లాడారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఆడెపు రాజేశం, నాయకులు సూర సమ్మయ్య, ఎర్రం స్వామి, ఇబ్రహీం, మాదాసు రాజ్‌కుమార్, ఎండీ ఫయాజ్, కచ్చపాక తిరుపతి పాల్గొన్నారు.

గుర్తింపు సంఘం ఎన్నికల్లో యూనియన్ సత్తా చూపాలి

అంతర్గాం: టీఎస్ జెన్‌కో కార్మిక సంఘం గుర్తింపు ఎన్నికల్లో ఈ-1535 యూనియన్ సత్తా చూపాలని రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఎంఏ వజీర్, కేపీ కృష్ణమోహన్ పిలుపునిచ్చారు. శనివారం విద్యుత్ సౌధలో సెప్టెంబర్ 8న జరుగబోయే గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల ప్రచార పోస్టర్‌ను రామగుండం నాయకులతో ఆవిష్కరించి మాట్లాడారు. కార్మికుల ఉద్యోగ భద్రత డిమాండ్లను పరిష్కరించడంలో ముందువరుసలో నిలిచిన ఈ-1535 యూనియన్‌కు ఘన విజయం సాధించి పెట్టాలని వజీర్, కృష్ణ మోహన్ కార్మికులను కోరారు. ఈ కార్యక్రమంలో రామగుండం బీ థర్మల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి టీ జితేందర్‌రెడ్డి, అధ్యక్షుడు అబ్దుల్ నజ్మీ, గుర్రం కుమారస్వామి పాల్గొన్నారు.

ఐక్య కూటమిగా ఎన్నికల బరిలో

గోదావరిఖని: సింగరేణి రిజిష్టర్ కార్మిక సంఘాలు ఐక్య కూటమిగా ఏర్పడి సింగరేణి గుర్తింపు ఎన్నికల బరిలో దిగనున్నాయి. స్థానిక కూరగాయాల మార్కెట్‌లోని ఎంసీపీఐ(యూ) కార్యాలయంలో తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం(టీఎస్‌యూఎస్), సింగరేణి ఐక్య గని కార్మిక సంఘం(ఏఐసీటీయూ), శ్రామికశక్తి గోదావరి లోయ బొగ్గుగని కార్మిక సంఘం(ఏఐఎఫ్‌టీయూ), ప్రజా తెలంగాణ సింగరేణి కార్మిక సంఘం(పీటీఎస్‌కేఎస్), సింగరేణి గని కార్మికసంఘం(యూసీసీఆర్ఐ-ఎంఎల్), తెలంగాణ బహుజన ఎంప్లాయిస్ ఆఫ్ సింగరేణి(టీయూబీఈ ఎస్) సంఘాల నాయకులు ప్రకటించారు. టీఎస్‌యూఎస్ లేదా ఎస్‌జీఎల్‌బీకేఎస్ (ఏఐఎఫ్‌టీయూ) పోటీలో ఉండి మిగిలిన కార్మిక సంఘాలు బలపరుస్తాయని తెలిపారు. సమావేశంలో ఆ యా సంఘాల అధ్యక్ష, కార్యదర్శులు పార్వతి రాజిరెడ్డి, ఎంఏ గౌస్, వెల్తూరు సదానందం, సీహెచ్ అబ్బన్న, జీ రాములు, యాకయ్య నీరటి రాజన్న, బీ ముకుందరావు, కామినేని రాజేశం, శ్రీనివాసచారి పాల్గొన్నారు.

చట్టాలపై ప్రజలకు కనీస అవగాహన ఉండాలి

- న్యాయమూర్తి యూనిస్


మాట్లాడుతున్న న్యాయమూర్తి యూనిస్

జ్యోతినగర్: సమాజంలో ప్రతి పౌరుడికి చట్టాలు, న్యాయ వ్యవస్థలపై కనీస అవగాహన ఉండాలని గోదావరిఖని మొదటి అదనపు మెజిస్ట్రేట్ యూనిస్ అన్నారు. లీగల్ అథారిటీ సెల్ ఆధ్వర్యంలో స్థానిక మల్కాపూర్ గ్రామంలో నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆమె ముఖ్య అతిథిగా మాట్లాడారు. ప్రజలకు చట్టాలపై సరైన అవగాహన లేకపోవడంతో తమ హక్కులను కోల్పోవడంతోపాటు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. బాధితులకు బాసటగా చాలా చట్టాలు ఉన్నాయని, వాటిని సద్వినియోగం చేసుకొని న్యాయం పొందాలన్నారు. ప్రజలలో చైతన్యం తీసుకువచ్చేందుకు మండలస్థాయిలో లీగల్ అథారిటీ సెల్ ఉందని, అలాగే న్యాయ విజ్ఞాన సదస్సులను నిర్వహిస్తున్నామన్నారు. లక్ష రూపాయల లోపు ఆదాయం ఉన్న వారికి ఉచితంగా కోర్టు పరమైన వ్యవహారంలో న్యాయ సహాయం చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తి రవి, బార్ అసోసియేషన్ సభ్యులు మేడ చక్రపాణి, సంజయ్, కార్పొరేటర్ వెంగల పద్మలత, న్యాయవాదులు శైలజ, వహీద, గ్రామస్థులు పాల్గొన్నారు.

మండల స్థాయి ఆటల పోటీలు

ముత్తారం: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 28, 29 తేదీల్లో ముత్తారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు చెందిన 14 నుంచి 17 సంవత్సరాల బాలబాలికలకు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, అథ్లెటిక్స్ విభాగాల్లో ఆటల పోటీలు నిర్వహించడం జరుగుతుందని మండల విద్యాధికారి చంద్రయ్య పేర్కొన్నారు. ఈ ఆటల పోటీల్లో పాల్గొనే విద్యార్థులు పాఠశాల స్టడీ సర్టిఫికెట్‌తోపాటు ఉదయం 10గంటలకు హాజరు కావాలని సూచించారు. మండల స్థాయిలో గెలుపొందిన వారిని డివిజన్, జిల్లాస్థాయికి పంపించడం జరుగుతుందని పూర్తి వివరాలకు కేజీబీవీ పీఈటీ సునీతను సంప్రదించాలని ఆయన పేర్కొన్నారు.

పెన్షన్ విధాన మార్పును వ్యతిరేకిస్తూ పోస్టర్ ఆవిష్కరణ

రామగిరి: ఉపాధ్యాయుల పెన్షన్ విధానాన్ని రద్దు చేస్తూ కంట్రిబ్యూషన్ పెన్షన్‌ను అమలు చేయడాన్ని వ్యతిరేకిస్తూ శనివారం డీటీఎఫ్ ఆధ్వర్యంలో పోస్టర్‌ను ఆవిష్కరించారు. స్థానిక రత్నాపూర్ ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన సమావేశంలో సెప్టెంబర్ 1న విద్రోహ దినంగా పాటించాలని పోస్టర్ ఆవిష్కరించారు. పెన్షన్ విధానంలో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ సెప్టెంబర్ 15న చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని చేపట్టినట్లు డీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు గడ్డి సత్యనారయణ తెలిపారు. ఈ ధర్నా కార్యక్రమానికి అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు హజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు ఉమామహేశ్వర్‌రావు, సునీల్‌రెడ్డి, సత్యనారయణ, శ్రీధరాచారి, సుజాత, సంజీవ్, తిరుమల, రజిత, హబీబ్, అఫ్రోజ్, శ్యామయ్య, రాములు, సంపత్ కుమార్, వెంకటేశం, సుకుమార్ పాల్గొన్నారు.

విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ

రామగిరి: మదర్‌థెరిస్సా జయంతిని పురస్కరించుకొని శనివారం ఎన్ఎస్‌యూఐ నాయకుడు కొప్పుల గణపతి ఆధ్వర్యంలో మండలంలోని రత్నాపూర్ ప్రభుత్వ పాఠశాలకు చెందిన విద్యార్థులకు నోట్‌బుక్స్ పెన్నులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బోగే లింగయ్య, కాంగ్రెస్ నాయకులు స్వామిగౌడ్, కండెపోచం, రేండ్ల సందీప్, మర్కో సంతోష్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఫ్రెషర్స్ డే హంగామా

మంథని: స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ఫ్రెషర్స్‌డే వేడుకలను విద్యార్థులు శనివారం ఘనంగా జరుపుకున్నారు. ఆటాపాటలు, నృత్యాలతో సీనియర్స్ విద్యార్థులు జూనియర్ విద్యార్థులకు స్వాగతం పలికారు. సాంస్కృతిక కార్యక్రమాలతో విద్యార్థులు హంగామా చేశారు. సీఐ నటేష్, ఎస్ఐ ఉపేందర్‌రావు విద్యార్థులు శ్రద్ధగా చదివి ఉన్నతంగా ఎదగాలని, ఇలాంటి ఇబ్బందులు ఎదురైన కుటుంబ సభ్యులు, స్నేహితులు, పోలీసులకు తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చంద్రశేఖర్ ఫిర్యాదు పై పోలీసుల విచారణ

కమాన్‌పూర్: తన పట్టా భూమిలో ఏర్పాటు చేసిన చేపల చెరువు కట్టలు తొలగించి తనను అవమానపర్చారంటూ కమాన్‌పూర్ మత్స్యకారుల సంఘంలోని 138మంది సభ్యులపై ఆ గ్రామానికి చెందిన పల్లి చంద్రశేఖర్ అనే మత్స్యకారుడు ఇటీవల మంథని కోర్టులో చేసిన ఫిర్యాదుపై కోర్టు ఆదేశాల మేరకు విచారణ జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు. అయితే పెద్ద చెరువు భూమిని పల్లి చంద్రశేఖర్ ఆక్రమించుకున్నాడని ఆరోపిస్తూ కమాన్‌పూర్ మత్స్యకారుల సంఘం సభ్యులు ఆయనకు వ్యతిరేకంగా ఆందోళన కార్యక్రమాలు చేపట్టంతో చంద్రశేఖర్ కోర్టులో ఫిర్యాదు చేశాడు. ఈ ఫిర్యాదుపై పోలీసులు విచారణ కొనసాగిస్తున్నారు.

బీపీ మండల్ 99వ జయంతి

కమాన్‌పూర్: మండల కేంద్రంలో శనివారం బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నల్లవెల్లి శంకర్ ఆధ్వర్యంలో బిందేశ్వర ప్రశాద్ మండల్ యాదవ్ 99వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన చిత్రపటానికి పూలవేసి నివాళులు అర్పించి మాట్లాడారు. బీపీ మండల్ బీసీ సంఘాలకు చేసిన సేవలను కొనియాడారు. బీపీ మండల్ బీహార్ 7వ ముఖ్యమంత్రిగా, పార్లమెంటరీ సభ్యుడిగా పనిచేసి ఒబీసీలకు 1980లో కమిషన్‌కు కీలకమైన సూచనలు చేసి హక్కులను సాధించారని అన్నారు. బీసీలకు 50శాతం రాజకీయ రిజర్వేషన్‌తోపాటు బీసీ ఉద్యోగులకు పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం డివిజన్ ఇన్‌చార్జ్ పిల్లి చంద్రశేకర్, మండల అధ్యక్షుడు కొలిపాక శంకర్, బర్ల శ్రీనివాస్, తీగల మధు, మాటేటి కుమార్, శ్రీకాంత్, సాగర్, చాట్ల గట్టయ్య ఉన్నారు.

మాజీ ఎంపీటీసీ టీఆర్ఎస్ నుంచి సస్పెండ్

కమాన్‌పూర్: మాజీ ఎంపీటీసీ పిల్లి చంద్రశేఖర్‌ను టీఆర్ఎస్ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు ఆ పార్టీ మండల అధ్యక్షుడు పిన్‌రెడ్డి కిషన్‌రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. చంద్రశేఖర్ పార్టీ క్రమశిక్షణను ఉల్లఘించినందుకు ఎమ్మెల్యే ఆదేశాల మేరకు సస్పెండ్ చేస్తున్నట్లు తెలిపారు. పార్టీ క్రమశిక్షణ ఉల్లంఘిస్తే ఎంతటి వారినైన ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

వైభవంగా గణపతి నవరాత్రి ఉత్సవాలు

● భారీ దూప్‌స్టిక్‌ను వెలిగించిన ఎమ్మెల్యే


వినాయకుడికి పూజలు నిర్వహిస్తున్న భక్తులు

మంథని: డివిజన్‌లో గణపతి నవరాత్రోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. శనివారం మంథనిలోని స్థానిక గాంధీచౌక్‌లో ఏర్పాటు గణపతి వద్ద 8 రోజుల పాటు వెలిగే దూప్‌స్టిక్‌కు ఎమ్మెల్యే పుట్ట మధు, సర్పంచ్ పుట్ట శైలజలు వెలిగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంథని నియోజకవర్గంలో జరిగే ప్రజాభివృద్ధికి ఎలాంటి ఆటంకాలు కలుగకుండా ఉండాలని గణపతిని ప్రార్థించినట్లు తెలిపారు. పర్యావరణ పరిరక్షణ కోసం తన నివాసంలో టీఆర్ఎస్ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చంద్రుపట్ల సునీల్‌రెడ్డి మట్టి వినాయకున్ని ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణంలోని పలు వార్డుల్లో యువత, చిన్నారులు, భక్తులు, మండపాలను ఏర్పాటు చేసుకొని వినాయక విగ్రహాలను వేదపండితులు మంత్రోచ్ఛరణల మధ్య ప్రతిష్ఠించారు. విగ్రహాల ఏర్పాటుతో ఆధ్యాత్మిక వాతావరణం వెల్లువిరుస్తుంది.

మంథని రూరల్‌లో..

మంథని రూరల్: మండలంలోని పలు గ్రామాల్లో గణపతి నవరాత్రోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. గ్రామాల్లోని వినాయకునిడి ప్రతిష్ఠించే మండపాలను సుందరంగా తీర్చిదిద్దారు.

రామగిరిలో..

రామగిరి: మండల కేంద్రంతోపాటు పలు గ్రామాల్లో ఘనంగా గణనాథులను ప్రతిష్ఠించారు. శుక్రవారం వినాయక చతుర్థి వేడుకలను పురస్కరించుకుని ఆయా గ్రామాల్లో యువజన సంఘాల నాయకులు, యూత్ సభ్యులు ఆయా మండపాలను అందంగా అలంకరించి గణపతిని ప్రతిష్ఠించి పూజలు నిర్వహించారు. రామగిరి, సెంటనరీకాలనీ, రత్నాపూర్, లద్నాపూర్, నాగెపల్లి, ఆదివారంపేట, మచ్చుపేట, మైదంబండ, బేగంపేట, కల్వచర్ల తదితర గ్రామాల్లో ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు పూజలు నిర్వహించారు.

కమాన్‌పూర్‌లో..

కమాన్‌పూర్: గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మండలంలోని అన్ని గ్రామాల్లోని వాడ వాడలో గణనాథుడు కొలువుదీరాడు. మండలపాలవద్ద భక్తులు రంగు రంగులపూలతో మండపాలను అలం కరించారు. మెదటిరోజు భక్తులు తీరొక్క పూలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

కార్మికుల సంక్షేమం, అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

● ఎమ్మెల్యే పుట్ట మధు


కార్మికులకు ఆర్డర్ కాపీలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే పుట్ట మధు

మంథని: మంథని మేజర్ గ్రామ పంచాయితీలో పని చేస్తున్న పారిశుద్ధ్య కార్మికుల సంక్షేమ, పట్టణ ప్రజల అభివృద్ధే లక్ష్యంగా తమ పాలన కొనసాగుతుందని ఎమ్మెల్యే పుట్ట మధు స్పష్టం చేశారు. ఎన్నో ఏళ్లుగా గ్రామ పంచాయితీలో పనిచేస్తున్న 8మంది కార్మికులను ప్రభు త్వం పర్మినెంట్ చేయగా వారికి స్థానిక అంబేద్కర్ చౌక్‌లో ఆర్డర్ కాపీలను ఎమ్మెల్యే పుట్ట మధు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఇద్దరు సర్పంచ్‌ల గెలుపులో తాను కీలక పాత్ర పోషించానని, ప్రస్తుతం తమ కుటుంబానికి ప్రజలు సర్పంచ్‌గా, ఎమ్మెల్యేగా సేవచేసే అవకాశం కల్పించారన్నారు. అందుకే ప్రజల కోసం అనేక సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలు అమ లు చేస్తున్నామన్నారు. గతంలో ఉన్న పాలకులు కార్మికులను తమ ఇండ్లలో పని చేయించుకోవడం తప్పా ప్రజలకు సేవ చేయనీయలేదన్నారు. ప్రస్తుతం కార్మికులు కేవలం ప్రజాసేవకు మాత్రమే అంకితమయ్యారని, దీంతో పట్టణం పరిశుభ్రంగా ఉంటుందన్నారు. ఇటు కార్మికుల, అటు ప్రజల సమస్యలు పరిష్కరించుకుంటూ అభి వృద్ధి కార్యక్రమాలు విస్తృత పరుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పుట్ట శైలజ, ఎంపీపీ ఏగోళపు కమల శంకర్‌గౌడ్, నాయకులు ఏగోళపు శంకర్‌గౌడ్, తగరం శంకర్‌లాల్, ఆకుల కిరణ్, కొండ శంకర్, కుమార్, యా కూబ్‌లు పాల్గొన్నారు.

కరాటే విద్యార్థి విజ్ఞాయ్‌కి అభినందన



విద్యార్థిని అభినందిస్తున్న పాఠశాల యాజమాన్యం

మంథని: ఇటీవల డిల్లీలో జరిగిన నేషనల్ కరాటే పోటీల్లో రజిత పతకం సాధించిన మంథ విజ్ఞాయ్‌ని స్థానిక కాకతీయ టెక్నో పాఠశాలలో శనివారం ప్రత్యేకంగా అభినందించారు. ఈ పోటీలో పతకంతో పాటు 2020 జరిగే ఒలంపిక్స్‌లో పాల్గొనటానికి విజ్ఞాయ్ అర్హత సాధించినట్లు కోచ్ కావేటి సమ్మయ్య తెలిపారు. ఈసందర్భంగా విజ్ఞాయ్‌తోపాటు కోచ్ సమ్మయ్యలను కేటీఎస్ తరపున నరేష్, చంద్రమౌళి, భాస్కర్, సతీష్, మహేష్, మోహన్, ప్రిన్సిపాల్ స్నేహశీల, ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు.

గణపతి మండపాలకు లడ్డు పంపిణీ

మంథనిరూరల్: మండలంలోని దుబ్బపల్లి, చిల్లపల్లి, బెస్తపల్లి, సిరిపురం గ్రామాల్లోని 8 వినాయక మంటపాలకు శ్రీధర్ బాబు సేవా సమితి ఆధ్వర్యంలో వినాయక చవితి సందర్భంగా రెండుకిలోల లడ్డు చొప్పున అందించినట్లు యూత్ కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఎండీ జాఫర్ తెలిపారు. ఈకార్యక్రమంలో నాయకులు శివశంకర్‌గౌడ్, మాడిశెట్టి వెంకటేష్, ఇసంపెల్లి సంతోష్, సంజీవ్, చంద్రమోహన్, రాజయ్య, శ్రీనివాస్‌రెడ్డిలు పాల్గొన్నారు.

మంథని నియోజకవర్గ యూత్ ఇన్‌చార్జ్‌గా విష్ణుగౌడ్

ముత్తారం: సర్దార్ సర్వాయిపాపన్నగౌడ్ మంథని నియోజకవర్గ యూత్ ఇన్‌చార్జ్‌గా మండలంలోని లక్కారం గ్రామానికి చెందిన తాళ్లపల్లి విష్ణుగౌడ్ నియమితులయ్యారు.తన నియామకానికి సహకరించిన వారందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

ప్రభుత్వానికి పట్టింపేది?

ముత్తారం: మధ్యాహ్న భోజన పథకం పై ప్రభుత్వం చిన్నచూపు చూస్తుందని పీడీఎస్‌యూ మంథని డివిజన్ అధ్యక్షుడు గాదం రాకేష్ అన్నారు. మండలంలోని పోతారం ప్రభుత్వ పాఠశాలల్లో ఆయన విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. విద్యార్థులకు కావాల్సిన భోజన సదుపాయాలను ప్రభుత్వం ఏర్పాటు చేయడం లేదన్నారు. విద్యార్థులకు అన్నం, నీళ్లచారు మాత్రమే పెట్టి చేతులు దులుపుకుంటున్నారని ఆయన ఆరోపించారు. వెంటనే ప్రభుత్వం మధ్యాహ్న భోజనంపై దృష్టిపెట్టి విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మారుతీ, సాయి, వెంకటేష్, అర్జున్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆదరణ పిల్లల ఆశ్రమం ప్రారంభం

లక్ష్మీనగర్: గోదావరిఖని ఆర్‌సీఓఏ క్లబ్ సమీపంలో ఆదరణ నిస్సహాయ పిల్లల ఆశ్రమ నూతన భవనం ప్రారంభమైంది. శనివారం జిల్లా ప్రణాళిక బోర్డు సభ్యురాలు సోమారపు లావణ్య హాజరై ఆశ్రమాన్ని ప్రారంభించారు. నిర్వాహకులు మద్దెల దినేష్, రహ్మత్‌పాషా ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ నాయిని భాగ్యలక్ష్మి, నాయకులు బొల్లెన శ్రీధర్, ఏలేశ్వరం వెంకటేషం, ఆమంచగౌతం, కవిత, శంకర్, చందుయాదవ్, ఈవీ లక్ష్మి, కృష్ణ, అర్చన, కనకరాజ్ తదితరులు పాల్గొన్నారు.

జై బోలో గణేష్ మహరాజ్‌కీ జై

- వాడవాడ కొలువుదీరిన బొజ్జగణపయ్యలు
- పూజాసామాగ్రి కొనుగోలుతో కిక్కిరిసిన చౌరస్తా - లక్ష్మీనగర్ రహదారి



పూజాసామాగ్రి కొనుగోలుతో కిక్కిరిసిన చౌరస్తా - లక్ష్మీనగర్ రహదారి

లక్ష్మీనగర్: విఘ్నాలు తొలగించి విజయాలు ప్రసాదించే ఆదిదేవుడు వినాయకుడి నవరాత్రి ఉత్సవాలు రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. వాడవాడన కొలువుదీరిన మండపాల్లో బొజ్జ గణపయ్య కొలువుదీరి పూజలందుకుంటున్నాడు. గోదావరిఖని వాడవాడలా గణనాథుడి మండపాల వద్ద చిన్నా పెద్ద సందడితో పండుగ వాతావరణం నెలకొన్నది. ఉదయం నుంచి గోదావరిఖని ప్రధాన చౌరస్తా - శివాజీనగర్ రహదారి పూజా సామాగ్రి, గణపతి ప్రతిమల కొనుగోళ్లతో కిక్కిరిసింది. స్థానిక ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల మైదానం, వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం, 2ఏ మోరీ సమీపంలో, కోదండ రామాలయంలో గణపతి విగ్రహాలు అమ్మకాలు జరిపారు. కాగా వాహనాల్లో వినాయక విగ్రహాలను మండపాలకు తరలించారు. సాయంత్రం వరకు గణనాథుడు మండపాల్లో పూజలందుకున్నాడు. వేదమంత్రాలు, భక్తి గీతాలతో ఈ ప్రాంతమంతా మార్మోగుతున్నాయి. కృష్ణనగర్‌లోని శ్రీరామయూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేషునికి 50కిలోలడ్డును శనిగల బాపు, శనిగల సాయికిరణ్ బహూకరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ, ఏఐటీయూసీ నాయకులు శనిగల శ్రీనివాస్, రమేష్, విష్ణు, రవితేజ, తిరుపతి, మనోజ్, సురేష్, ఓదెలు పాల్గొన్నారు.

లక్ష్మీనగర్ బోళ్లపాపుల వద్ద గణపతి మిత్ర మండలి ఆధ్వర్యంలో 18అడుగుల మహాగణపతిని ప్రతిష్ఠించారు. ఈ పూజా కార్యక్రమాల్లో ఆర్‌టీసీ చైర్మన్, ఎమ్మెల్యే సోమారపు సత్యనారాయణ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫ్లోర్ లీడర్ సత్యప్రసాద్, బిక్షపతి, అజీం పాల్గొన్నారు.

జ్యోతినగర్‌లో..

జ్యోతినగర్: వినాయక చవితి పర్వదినాన్ని శుక్రవారం ఎన్టీపీసీ ఏరియాలో ఘనంగా నిర్వహించారు. వాడవాడలా గణనాథుడిని ప్రతిష్ఠించి నవరాత్రి ఉత్సవాలను ప్రారంభించారు. ఎన్టీపీసీ ఏరియాలో పీటీఎస్, కృష్ణానగర్, అన్నపూర్ణకాలనీ, ఆటోనగర్, శాలపల్లి, మల్యాపూర్, పోరట్‌పల్లి, ఖాజిపల్లి తదితర కాలనీల్లో పదుల సంఖ్యలో గణేశ మంటపాలను ఏర్పాటు చేశారు. వినాయక మంటపాలను అందంగా అలంకరించి తొమ్మిది రోజులపాటు గణనాథుడికి పూజలు చేసేందుకు అన్ని ఏర్పాటు చేశారు. కాగా, శనివారం అన్నపూర్ణకాలనీలో త్రిశూల్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మట్టి వినాయక విగ్రహానికి టీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు కోరుకంటి చందర్ పూజలు చేశారు.

యైటింక్లయిన్‌కాలనీలో..

యైటింక్లయిన్‌కాలనీ: గణపతి నవరాత్రి ఉత్సవాలు కాలనీలో శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. పోతనకాలనీ, మారేడుపాక, కేకేనగర్‌లతో పాటు కాలనీలో సు మారు 70కిపైగా వినాయప్రతిమలు ప్రతిష్ఠించబడ్డాయి. గురువారం శాస్త్రోక్తంగా గణనాథులను భక్తులు మండపాలలో ప్రతిష్ఠించారు. వివిధ రూపాల్లో వినాయకుని ప్రతిమలు ఆకట్టుకుంటున్నాయి. ఆర్జీ-2 సేవాసమితి ఆధ్వర్యంలో ఉచితంగా మట్టి గణపతి ప్రతిమలను జీఎం విజయబాబు కాలనీ వాసులు అందజేశారు. గణపతి న వరాత్రులతో ఆధ్యాత్మిక శోభసంతరించుకున్నది.

గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడిగా ఆంజనేయులు

లక్ష్మీనగర్: గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు పోకల ఆంజనేయులు, ఎన్నం రాంచందర్ ఎన్నికయ్యారు. శనివారం గోదావరిఖనిలో వీహెచ్‌పీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి వేపూరి రాములుగౌడ్ మాట్లాడుతూ సోమవారం కోదండ రామాలయంలో మండప నిర్వాహకుల సమావేశం నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ సమావేశంలో మండపాల సీరియల్ నెంబర్లకు డ్రా తీస్తున్నట్టు పేర్కొన్నారు. ఈసమావేశంలో మండపం నుంచి ఇద్దరు మాత్రమే హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు. అలంకరణ, భజన, పూజలు తదితర విషయాలలో మొదటి బహుమతి, స్వతంత్ర చౌక్ గణేష్ మండపం నిర్వాహకులు శ్రీనివాస్, 2వ బహుమతి ఎన్‌టీఆర్ నగర్‌లోని శ్రీగణేష్ మిత్రమండలి నిర్వాహకులు లక్కం శ్రీనివాస్, మూడవ బహుమతి లక్ష్మీనగర్‌లోని లక్ష్మీగణేష్ మిత్రమండలి నిర్వాహకులు గాదె శరణ్‌కుమార్‌లు ఎంపికయ్యారని, వీరికి ఈ సమావేశంలో బహుమతులు అందజేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో నాయకులు అయోధ్య రవి, బంక సమ్మయ్య, సత్యనారాయణ, జలేందర్, సంపత్, జనార్ధన్, మునిగల సంపత్, ఎన్ వెంకటస్వామి పాల్గొన్నారు.







మట్టి విగ్రహాలను పంపిణీ చేస్తున్న ఆర్‌జీ-1 జీఎం, కొనుగోలు కేంద్రంలో గణపతికి పూజలు నిర్వహిస్తున్న మహిళలు, వినాయక లడ్డూ తీసుకువెళుతున్న భక్తులు

వీకేపీలో స్వచ్ఛపక్వాడ

యైటింక్లయిన్‌కాలనీ: స్వచ్ఛపక్వాడలో భాగంగా శనివారం ఆర్జీ-2లో వకీల్‌పల్లె గనిలో కార్మికులతో అధికారులు ప్రతిజ్ఞ చేయించారు. ఎస్‌ఓటూ జీఎం రవీందర్, డీజీఎం వెంకటేశ్వర్‌రావు, ఏజంట్ నాగేశ్వర్‌రావు, గని అధికారులు, కార్మికులు పాల్గొన్నారు.

నిర్బంధ బిల్లుల వసూళ్లను నిలిపివేయాలని వినతి



ఏడీఈకి వినతి పత్రం అందజేస్తున్న బీజేపీ నాయకులు

లక్ష్మీనగర్: వినాయక చవితి పురస్కరించుకుని ఏర్పాటు చేసిన మండపాల నుంచి నిర్బంధంగా విద్యుత్ బిల్లులను వసూలు చేయడం నిలిపి వేయాలని బీజేపీ విజ్ఞప్తి చేసింది. ఆపార్టీ కార్పొరేషన్ అధ్యక్షుడు బల్మూరి అమరేందర్‌రావు గోదావరిఖని శారదానగర్‌లోని విద్యుత్ సబ్‌స్టేషన్‌లో ఏడీఈకి వినతి పత్రం అందజేశారు. హిందు సమాజానికి ప్రధాన పండుగల్లో ఒకటైన వినాయక చవితి పురస్కరించుకుని తొమ్మిది రోజులు తాత్కాలికంగా మండపాలు ఏర్పాటు చేసుకున్నారని, మండపాల నుంచి గతంలో లేనివిధంగా విద్యుత్ బిల్లుల విషయంలో అధికారులు ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. అధికారులు కఠిన నిర్ణయాలు ఉపసంహరించుకోవాలని లేనిపక్షంలో హిందు సమాజ ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని హెచ్చరించారు. నాయకులు రావుల రాజేందర్, జక్కుల నరహరి, మాతంగి రేణుక, మామిడి రాజేష్, తోట కుమార్, సురేష్, సంపత్, రమేష్, రాజేష్, మహేందర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

కుక్కల బెడదను నివారించండి

- కమిషనర్‌కు నీడ స్వచ్ఛంద సంస్థ వినతి

కోల్‌సిటీ: రామగుండం కార్పొరేషన్ పరిధిలో కుక్కలబెడదను నివారించాలని నీడ స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు శనివారం కమిషనర్ జాన్ శామ్‌సన్‌ను కోరారు. ఈ మేరకు కార్యాలయంలో కమిషనర్‌కు వినతి పత్రం అందజేశారు. గోదావరిఖని రమేష్‌నగర్, జవహర్‌నగర్, కళ్యాణ్‌నగర్, మార్కెట్ తదితర ప్రాంతాల్లో కుక్కలు గుంపులుగుంపులుగా తిరుగుతూ స్థానిక ప్రజలను, వాహనచోదకులను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయని, వాటి నివారణకు చర్యలు తీసుకోవాలని కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో నీడ అధ్యక్షుడు పల్లెర్ల రమేష్‌గౌడ్, సభ్యులు నవీన్‌గౌడ్, అడిచెర్ల మహేందర్ ఉన్నారు.

మిజిల్స్, రుబెల్లా టీకాల పంపిణీ



విద్యార్థులకు టీకాలు వేస్తున్న వైద్య సిబ్బంది

లక్ష్మీనగర్: గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలో శనివారం లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో మిజిల్స్ రుబెల్లా టీకాలు వేశారు. స్థానిక అడ్డగుంటపల్లిలోని పట్టణ ఆరోగ్య కేంద్రం, జీఎం కాలనీలోని జనగామ పట్టణ ఆరోగ్య కేంద్రంతో పాటు శ్రీరామ విద్యాలయంలో విద్యార్థులకు టీకాలు వేశారు. రామగుండం లయన్స్‌క్లబ్ అధ్యక్షులు తానిపర్తి గోపాల్‌రావు మాట్లాడుతూ తొమ్మిది నెలల నుంచి 15ఏళ్ల లోపు పిల్లలు తప్పనిసరిగా టీకాలు వేయించుకోవాలని, రానున్న రోజుల్లో ఎలాంటి అనారోగ్య సమస్యలు రాకుండా ఈ టీకాలు దోహదపడుతాయన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కార్యదర్శి రాజేందర్, ఆర్‌ఎంపీ, పీఎంపీల రాష్ట్ర అధ్యక్షుడు శంకర్ ముదిరాజ్, భూమయ్య, పాఠశాల నిర్వాహకురాలు జ్యోతి, ఆరోగ్యకేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

యైటింక్లయిన్‌కాలనీలో..

యైటింక్లయిన్‌కాలనీ: అల్లూరు అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం చిన్నారులకు తట్టు రుబెల్లా నివారణ టీకాలను వేశారు. అర్బన్‌హెల్త్ సెంటర్ సిబ్బంది 201 మంది చిన్నారులకు తట్టురుబెల్లా టీకాలను ఇచ్చారు. డాక్టర్ ఎస్‌ఏ బేగం, సీఓ మేరీ, అంగన్‌వాడీ కార్యకర్త అన్నపూర్ణ, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

అంతర్గాంలో..

అంతర్గాం: పెద్దంపేట, సుభాష్‌నగర్ అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలకు రాయదండి సర్పంచ్ ఆముల శ్రీనివాస్ ఆధ్వర్యంలో శనివారం తట్టు నివారణ, రుబెల్లా వ్యాక్సిన్‌ను ఏఎన్‌ఎంల పర్యవేక్షణలో వేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కేంద్రాల టీచర్లతో పాటు ఏఎన్‌ఎం, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

'జాతీయ సంఘాల వైఫల్యాలను తెలియచెప్పాలి'

యైటింక్లయిన్‌కాలనీ: జాతీయ సంఘాల వైఫల్యాలను కార్మికవర్గానికి తెలియజెప్పాల్సిన బాధ్యత కార్యకర్తలదేనని టీబీజీకేఎస్ ఆర్జీ-2 ఉపాధ్యక్షుడు ఐలిశ్రీనివాస్ అన్నారు. శనివారం బేస్ వర్క్స్, యూనియన్ కార్యాలయంలో వేర్వేరుగా జరిగిన కార్యకర్తల సమావేశాల్లో ఆయన మాట్లాడారు. గతంలో గుర్తింపు సంఘాలుగా ఉన్న జాతీయ సంఘాలు పలు హక్కులను పోగొట్టాయన్నారు. 50శాతం వేతనాలు పెంచుతామని గొప్పలు చెప్పిన సంఘాలు 20శాతంమాత్రమే పెంపుకు అంగీకారం తెలిపి బొగ్గుగని కార్మికులకు అన్యాయం చేశాయన్నారు. డిపెండెంట్ ఉద్యోగాలకోసం టీబీజీకేఎస్ చేసిన ప్రయత్నాలను అడ్డుకున్న సంఘాలు ఎన్నికల్లో గెలుపుపైనే దృష్టి పెట్టాయని విమర్శించారు. కార్మికుల కోసం పనిచేసే టీబీజీకేఎస్‌ను గెలిపించేలా కార్యకర్తలు కృషిచేయాలని సూచించారు. ఈసమావేశాల్లో సత్యనారాయణరెడ్డి, శంకర్‌నాయక్, కర్క శ్రీనివాస్, అక్రమ్, ఆవునూరి రాజేషం, చంద్రశేఖర్, స్వామి, గట్టయ్య, అనిల్‌రెడ్డి, హరిప్రసాద్‌లు పాల్గొన్నారు.

విద్యార్థుల భవిష్యత్‌పై ప్రత్యేక శ్రద్ధ

సుల్తానాబాద్ : ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణకు పాటు పడుతూనే, విద్యార్థుల భవిష్యత్‌పై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నట్లు పీఆర్‌టీయూ మండల ప్రధాన కార్యదర్శి మిట్టపల్లి యుగేందర్ అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో శనివారం పీఆర్‌టీయూ మండల స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీఆర్‌టీయూ ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాల గురించి వివరించారు. నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా లచ్చయ్య, అసోసియేట్ ప్రెసిడెంట్‌గా కుమారస్వామి, కార్యదర్శిగా రమునందన్, మహిళ ఉపాధ్యాయులుగా రమాదేవి ఎన్నికయ్యారు.

ఘనంగా నవరాత్రి వేడుకలు ప్రారంభం

ఓదెల : మండలంలోని అన్ని గ్రామాల్లో శుక్రవారం గణపతి నవరాత్రి వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. గతంలో మాదిరిగా ఈ సారి కూడా కులాలు, బృందాల వారీగా గణపతులను ఏర్పాట్లు చేశారు. కొలనూర్‌లో గణపతి మండపం వద్ద మాజీ ఎంపీపీ గంట రాములు, ఇందుర్తిలో ఎంపీపీ గట్టు రమాదేవి శ్రీనివాస్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో పలువురు సర్పంచులు, ఎంపీటీసీలు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.



కొలనూర్‌లో పూజలు చేస్తున్న భక్తులు

ఎలిగేడులో...

ఎలిగేడు : మండల కేంద్రంతోపాటు పలు గ్రామాల్లో శుక్రవారం వినాయక చవితి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విగ్రహాలను ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు చేశారు. నవరాత్రుల కోసం నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ మేరకు ప్రతిష్ఠ జరుగగా పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

కాల్వశ్రీరాంపూర్‌లో..

కాల్వశ్రీరాంపూర్ : మండలంలోని ఆయా గ్రామాల్లో శుక్రవారం గణపతి విగ్రహాలను ప్రతిష్ఠంచారు. దేవాలయాలతోపాటు ముఖ్య కూడళ్లలో వినాయకులను ప్రతిష్ఠించారు. కులసంఘాలు, యువజన సంఘాలు ప్రత్యేక పూజలు, భజనలు చేస్తున్నారు. వినాయకుని పాటలతో గ్రామాలు మార్మోగుతున్నాయి.

జూలపల్లిలో..

జూలపల్లి : మండల కేంద్రంలో నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని మండోటే ఏరియాలోని మార్కండేయ ఆలయంలో పద్మశాలి కులస్తులు ఏర్పాటు చేసిన గణేష్ మండపంలో శనివారం మాజీ ఎమ్మెల్యే విజయరమణారావు ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. నాయకులు మెరుగు రమేష్, కొండ రవి, బైరి భూమయ్య తదితరులు పాల్గొన్నారు. అక్కడి సమీపంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపంలో సర్పంచ్ కొంజర్ల వెంకటయ్య దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు.

ధర్మారంలో..

ధర్మారం : మండలంలో శుక్రవారం వినాయక చవితి వేడుకలు అంగరంగా వైభవంగా జరిగాయి. శుక్రవారం ఉదయం వినాయకుల విగ్రహాలను ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం మండపాల వద్ద సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

సుల్తానాబాద్‌లో..

సుల్తానాబాద్ : సుల్తానాబాద్ పట్టణంలో 30 చోట్ల విగ్రహాలను, అలాగే మండల వ్యాప్తంగా 160 చోట్ల విగ్రహాలను ప్రతిష్ఠించారు. శాస్త్రీనగర్‌లో ప్రతిష్ఠించిన మట్టితో తయారు చేయబడిన విగ్రహం అందరినీ ఆకర్షిస్తున్నది. శనివారం స్థానిక గౌడ వీధిలో ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద సర్పంచ్ అంతటి అన్నయ్యగౌడ్ పుష్పలత దంపతులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించగా అంతటి సాగర్ మౌనిక దంపతులు భక్తులకు అన్నదానం నిర్వహించారు. స్థానిక శ్రీవేణుగోపాలస్వామి, శివాలయం, గాంధీనగర్, జవహర్‌నగర్, పాతజెండా, స్వర్ణకార వీధి, పోచమ్మ రోడ్డు, రజక వాడ, వైశ్యభవన్, మండపాల వద్ద భజనలు, భక్తి కార్యక్రమాలు నిర్వహించారు

29న ఎస్సీ కార్పొరేషన్ రుణాల ఇంటర్వ్యూ

ఓదెల : మండల పరిషత్ కార్యాలయంలో ఈ నెల 29న ఎస్సీ కార్పొరేషన్ రుణాల కోసం ఇంటర్వ్యూ నిర్వహించనున్నట్లు ఇన్‌చార్జి ఎంపీడీఓ సత్తయ్య ఒక ప్రకటనలో తెలిపారు. కొలనూర్ దక్కన్ గ్రామీణ బ్యాంకు పరిధిలోని దరఖాస్తులకు ఉదయం 11 గంటలకు, అలాగే పొత్కపల్లి కేడీసీసీ బ్యాంకు పరిధిలోని దరఖాస్తుదారులకు మధ్యాహ్నం 12 గంటలకు, ఆంధ్రాబ్యాంకు పరిధిలోని వారికి మధ్యాహ్నం ఒంటి గంటకు ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఎస్సీ కార్పొరేషన్ సబ్సిడీ రుణాల కోసం దరఖాస్తులు సమర్పించిన వారందరు ఒరిజినల్ ప్రతులతో హాజరుకావాలన్నారు. హాజరు కాని వారిని ఎంపిక నుంచి తొలగిస్తామని ఎంపీడీఓ తెలిపారు.

వీరస్వామికి డాక్టరేట్

ఎలిగేడు: మండల కేంద్రానికి చెందిన మాజీ సర్పంచ్, న్యాయవాది బుర్ర వీరస్వామిగౌడ్‌కు శుక్రవారం హార్వేస్ట్ యూనివర్సిటీ (హెచ్‌బీయూ)సామాజిక సేవలను గుర్తించి విజయవాడలో డాక్టరేట్ ప్రదానం చేశారు. వీరస్వామిగౌడ్ 1992లో సారా వ్యతిరేక ఉద్యమానికి నాయకత్వం వహించారు. 1995లో సుల్తానాబాద్, పెద్దపల్లి కోర్టులలో న్యాయవాదిగా పనిచేస్తూ రిక్షా, ఆటో యూనియన్, హమాలీ, వ్యవసాయ, గీత, మత్స్యకార్మిక సంఘాలకు న్యాయ సలహాదారునిగా పని చేశారు. 2000లో బ్లడ్‌బ్యాంక్ తదితర సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. వీరస్వామి గౌడ్‌కు డాక్టరేట్ ప్రదానంపై అంబేద్కర్ చౌక్‌లో పలువురు ప్రజాప్రతినిధులు, వివిధ కుల సంఘాల, విద్యార్థి సంఘాల నాయకులు స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్, టీఆర్‌ఎస్ మండల యువత అధ్యక్షుడు మండిగ రాజనర్సు, కప్పల ప్రవీణ్, గౌడసంఘం నాయకులు బుర్ర రాజు, ఎన్ఎంసీ చైర్మన్ అడ్డగుంట తిరుపతిగౌడ్, గుర్రం అనిల్, కెక్కర్ల చంద్రయ్యగౌడ్, ముంజంపల్లి సమ్మయ్య, పర్శరాములుగౌడ్, ఎండి రహీమ్, భాస్కర్‌రెడ్డి, మల్లేశం, వెంకటేశ్‌గౌడ్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

కోలాటం శిక్షణ ప్రారంభం

ఓదెల : మండలంలోని నాంసానిపల్లిలో శుక్రవారం రాత్రి కోలాటం శిక్షణను ఓదెల ఎంపీటీసీ బోడకుంట శంకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన 20 మంది మహిళలకు కోలల జతలు పంపిణీ చేశారు. తొమ్మిది రోజుల పాటు శిక్షణ పొందిన అనంతరం నిమజ్జనం సందర్భంగా ఊరేగింపులో కోలాటం ప్రదర్శిస్తారని శిక్షకుడు ఎంబాడి రవి తెలిపారు. కార్యక్రమంలో వీదివాసులు, యువకులు పాల్గొన్నారు.

ఉత్తమ విద్యార్థినికి పారితోషికం

ఎలిగేడు : మండలంలోని నర్సాపూర్ ప్రాథమికోన్నత పాఠశాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన యాదగిరి అక్షితకు నగదు పారితోషికం అందించారు. గ్రామానికి చెందిన గోపు నారాయణరెడ్డి స్మారకార్థం ప్రతియేటా నగదు పారితోషకం అందజేస్తారు. నారాయణరెడ్డి కుమారుడు గోపు రాంచంద్రారెడ్డి ఐదు వందల రూపాయల నగదు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ కాంపెల్లి విజయప్రభాకర్, హెచ్‌ఎం కుమారస్వామి, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

కేసులను రద్దు చేయాలి

ఓదెల : కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలపై అక్రమంగా నమోదు చేసిన కేసులను రద్దు చేయాలని మండలంలోని కొలనూర్‌లో శనివారం ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో ప్రజాభిప్రాయ సేకరణ సందర్భంగా తమ అభిప్రాయాలను వ్యక్తం చేసే హక్కు ఉందని, కాంగ్రెస్ నాయకులపై లాఠీచార్జి చేసి మాజీ మంత్రిని అరెస్ట్ చేయడం సబబుకాదన్నారు. నాయకులు భరత్, సూర్యప్రకాష్, రజనీకర్‌రెడ్డి, నవీన్, రజనికాంత్, సంతోష్, సాయి పాల్గొన్నారు.

వేతనాలు చెల్లించాలని పారిశుధ్య కార్మికుల ఆందోళన

సుల్తానాబాద్ : సుల్తానాబాద్ మేజర్ గ్రామపంచాయతీ పారిశుధ్య కార్మికులు తమ వేతన బకాయిల కోసం శనివారం ఆందోళన చేశారు. గ్రామపంచాయతీ ఆవరణలో, జెండా చౌరస్తా వద్ద వారు తమ నిరసన తెలుపుతూ వెంటనే బకాయిలు చెల్లించాలని నినాదాలు చేశారు. పంచాయతీలో పనిచేస్తున్న తమకు ఆరు నెలలుగా వేతనాలు చెల్లించడం లేదని, తమ కుటుంబాలను ఎలా పోషించుకోవాలని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే వేతనాలు చెల్లించాలంటూ తాము సర్పంచ్, కార్యదర్శిని ప్రతినెల కలిసి విన్నవించుకుంటున్నామని, కానీ తమ మొర ఆలకించడం లేదన్నారు. అరకొర వేతనాలతో ఆరు నెలలుగా జీతాలు రాక తాము కడు దుర్భర పరిస్థితుల్లో విధులకు హాజరవుతూ గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుతూ ప్రజల ఆరోగ్య పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తుంటేపాలక వర్గం నిర్లక్ష్యంగా ఉండటం శోచనీయమన్నారు.

ముగిసిన మండల స్థాయి క్రీడా పోటీలు

సుల్తానాబాద్: గ్రామీణ పాఠశాలల మండల స్థాయి క్రీడోత్సవాలు శనివారం ముగిశాయి. బాలుర 14 ఏళ్ల విభాగంలో ఖోఖోలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల సుల్తానాబాద్ విజ్ఞాన్ హైస్కూల్ జట్టు ప్రథమ, ద్వితీయ స్థానం పొందారు. అలాగే కబడ్డీలో వివేకానంద హైస్కూల్, కేరళ మాడల్ స్కూల్ జట్టు, వాలీబాల్‌లో సెయింట్ మేరీ హైస్కూల్ , జడ్పీ హైసూకల్ సాంబయ్యపల్లి జట్టు ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచారు. బాలుర 17 ఏళ్ల విభాగంలో ఖోఖోలో విజ్ఞాన్ హైస్కూల్, ప్రభుత్వ ఉన్నతపాఠశాల సుల్తానాబాద్ జట్టు ప్రథమ, ద్వితీయ స్థనాల్లో నిలిచారు. కబడ్డీలో గర్రెపల్లి మాడల్ స్కూల్, సుల్తానాబాద్ ప్రభుత్వ హైస్కూల్ జట్టు, వాలీబాల్‌లో ఆల్ఫోర్స్ జడ్పీ హైస్కూల్ సాంబయయపల్లి జట్టు ప్రథమ, ద్వితీయ స్థానాలు పొందారు.

బాలికల విభాగంలో ఖోఖో క్రీడా పోటీల్లో గర్రెపల్లి గురుకుల పాఠశాల జట్టు, గట్టెపల్లి జడ్పీ హైస్కూల్ జట్టు, కబడ్డీలో సెయింట్‌మేరీ హైస్కూల్, గర్రెపల్లి గురుకుల జట్టు, సుల్తానాబాద్ సెయింట్ మేరీ జట్టు ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచారు.

వర్షాలు కురిసినప్పుడు రైతులు జాగ్రత్త పడాలి



పత్తి పంటను పరిశీలిస్తున్న డీఏఓ

ఓదెల: వర్షాలు కురిసినప్పుడు రైతులు జాగ్రత్తపడాలని జిల్లా వ్యవసాయ అధికారి తిరుమల్ ప్రసాద్ అన్నారు. మండలంలోని గూడెం గ్రామంలో శనివారం పత్తిపంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా డీఏఓ మాట్లాడుతూ వర్షాలు కురిసినప్పుడల్లా పత్తిపంటకు ఎండు తెగులు సోకుతుందన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో తాము అందించే సూచనలు పాటిస్తే పత్తికి ఎలాంటి నష్టం ఉండదన్నారు. నల్ల నేలల్లో వర్షాలకు తేమశాతం పెరిగి ఒక మొక్క నుంచి మరో మొక్కకు ఎండు తెగులు వ్యాపిస్తుందన్నారు. ఇలాంటి పరిస్థితిల్లో నీటి నిల్వ లేకుండా చూసుకోవాలని రైతులకు సూచించారు. ఏడీఏ జాకీర్‌అలీ, ఏఓ, ఏఈఓలు పాల్గొన్నారు.

కాల్వశ్రీరాంపూర్‌లో..

కాల్వశ్రీరాంపూర్ : పత్తి పంట నష్టంపై శాస్త్రవేత్తలకు సిఫారసు చేస్తానని జిల్లా వ్యవసాయ అధికారి తిరుమల్ ప్రసాద్ అన్నారు. మండలంలోని మీర్జంపేటలో గుడాపు లింగారెడ్డి, తోడేటి కుమార్, బందారపు శంకర్, గోపు కొముర య్యతోపాటు పలువురు రైతుల వాడిపోతున్న పత్తి పంటను శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. డీఏఓ వెంట కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు కాసర్ల తిరుపతిరెడ్డి, ఎంపీటీసీలు ఎనగందుల వెంకటేష్, వ్యవసాయ అధికారి కమలాకర్, ఏఈఓలు పాల్గొన్నారు.

నిమజ్జన ఉత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలి

ధర్మారం : గణేష్ నిమజ్జన ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలని ధర్మారం ఎస్సై బాబురావు సూచించారు. శనివారం ధర్మారం వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణలో గణేష్ నిర్వాహకులకు నిమజ్జన ఉత్సవాలపై శాంతి సదస్సు నిర్వహించారు. ఒకే రోజు నిమజ్జనం చేయాలని ఆయన పేర్కొన్నారు. గణేష్ మండపాల వద్ద పోలీస్ నిబంధనలను పాటించాలన్నారు. లౌడ్ స్పీకర్, సౌండ్ సిస్టంతో ప్రజలకు విఘాతం కలుగకుండ . గ్రామాల్లోని ఏ వీధుల్లో వినాయకుల విగ్రహాలను ప్రతిష్ఠించారో పోలీస్ స్టేషన్‌లో నిర్వాహకులు పేర్లను నమోదు చేసుకోవాలని ఆయన కోరారు. సమావేశంలో తహసీల్దార్ కైవై ప్రసాద్, ట్రాన్స్‌కో ఏఈఈ తిరుపతి, మండలంలోని గణేష్ మండపాల నిర్వాహకులు పాల్గొన్నారు.

ఓదెలలో..

ఓదెల: గణపతి నవరాత్రోత్సవాలను ప్రజలు శాంతియుతంగా నిర్వహించుకోవాలని పొత్కపల్లి ఎస్ఐ ఓంకార్‌యాదవ్ తెలిపారు. శనివారం సమన్వయ సమావేశాన్ని పోలీస్ స్టేషన్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ గ్రామాల్లో గణేషుని మండపాల వద్ద విద్యుత్ సౌకర్యం కోసం అనుమతి పొందాలని కోరారు. రోడ్డను ఆక్రమించి మండపాలు ఏర్పాటు చేసి ఆటంకాలు కలిగించవద్దని సూచించారు. కార్యక్రమంలో మండపాల నిర్వాహకులు పాల్గొన్నారు.

సినిమా గ్రాఫ్

సంగీత -అర్జున్‌రెడ్డి

శ్రీనివాస- లై

ఆడబిడ్డలకు బతుకమ్మ వైనం

(ఆంధ్రజ్యోతి, పెద్దపల్లి)

పూలతో దేవుళ్లను కొలవడం చూస్తుంటాం... ఆ పూలనే దేవుళ్లుగా కొలవడం తెలంగాణలో చూస్తుంటాం.. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో ప్రతి ఏటా అశ్వియుజ మాసంలో తొమ్మిది రోజుల పాటు బతుకమ్మ పండుగను జరుపుకోవడం ఆనవాయితీగా వస్తున్నది.. ప్రకృతిలో లభించే తీరొక్క పూలను తీసుకవచ్చి బతుకమ్మలను పేర్చి ఆడపడుచులు ఆడుకుంటారు. తొమ్మిదో రోజున సద్దుల బతుకమ్మను, ఆ మరుసటి రోజు దసరా పండుగను జరుపుకుంటారు.. ఈ పండుగలకు ఇంటిల్లిపాది బట్టలను కొనుగోలు చేసి ఆనందోత్సాహాల మధ్య జరుపుకుంటారు. సెప్టెంబర్ చివరి వారంలో జరుగనున్న బతుకమ్మ పండుగకు ప్రత్యేకతను చాటుకోనున్నది. రంజాన్ పండుగ రోజున ముస్లింలకు, క్రిస్మస్ రోజున పేద క్రైస్తవులకు ఉచితంగా బట్టలను పంపిణీ చేస్తున్నట్లుగానే, బతుకమ్మ పండుగకు నిరుపేద మహిళలకు ప్రభుత్వం చీరలను పంపిణీ చేసేందుకు సన్నాహాలు చేస్తున్నది. ఈ పండుగ సందర్భంగా జిల్లాలో 2,50,974 మహిళలకు చీరలను పంపిణీ చేయనున్నారు. ఈ మేరకు ప్రభుత్వానికి జిల్లా అధికార యంత్రాంగం నివేదిక పంపించింది. రాష్ట్రంలో చేనేత, పవర్‌లూం కార్మికులకు కడుపు నిండా తిండి పెట్టేందుకు గాను ప్రభుత్వం చీరల నేత పనిని అప్పగించింది. ఆ మేరకు రాష్ట్ర వ్యాప్తంగా కోటి 4 లక్షల 57 వేల 610 మంది మహిళలకు చీరలు పంపిణీ చేయాలని నిర్ణయించింది. రేషన్ కార్డు కలిగి ఉండి 18 సంవత్సరాలు నిండిన వారికే ఈ చీరలను పంపిణీ చేయాలని నిర్ణయించారు.

జిల్లాలో 1,99,825 ఆహార భద్రతా కార్డులు, 12,418 అంత్యోదయ కార్డులు, 184 అన్నపూర్ణ కార్డులున్నాయి. ఈ కార్డుల ద్వారా 6,25,776 మంది రేషన్ సరుకులు పొందుతున్నారు. ఇందులో 18 సంవత్సరాలు నిండిన మహిళలు 2,50,974 మంది ఉన్నట్లుగా గుర్తించారు. వీరందరికీ ప్రభుత్వం ఉచితంగా చీరలను పంపిణీ చేయనున్నది. టీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రంజాన్ పండుగ సందర్భంగా ముస్లింలకు, క్రిస్మస్ పండుగ సందర్భంగా పేద క్రిస్టియన్లకు ప్రభుత్వం ఉచితంగా బట్టలను పంపిణీ చేస్తూ వస్తున్నది. అయితే హిందువులకు కూడా మూడేళ్ల తర్వాత నిరుపేద మహిళలకు బతుకమ్మ, దసరా పండుగ సందర్భంగా ఉచితంగా చీరలు పంపిణీ చేయాలని నిర్ణయించారు. చీరల నేత దాదాపుగా పూర్తి కావస్తున్నది. సెప్టెంబర్ 2వ వారం చివరలో చీరలు జిల్లాకు చేరనున్నాయని అధికారులు చెబుతున్నారు. వీటిని జిల్లాలో గల 413 రేషన్ షాపుల ద్వారా చీరలను 18, 19, 20 తేదీల్లో పంపిణీ చేయనున్నారు. చీరలు తీసుకునేటప్పుడు ఆధార్ కార్డు ఓటర్ గుర్తింపు కార్డు కానీ, ఫొటో గుర్తింపు కార్డును తీసుక వెళ్లాల్సి ఉంటుంది.

రేషన్ షాపుల వద్దకు మహిళలు రాలేని పరిస్థితి ఉంటే వారి భర్త, తల్లి, తండ్రి ఎవరు వచ్చినా చీరలను అందజేయనున్నారు. మహిళలకు పంపిణీ చేసే చీరల ధర వెయ్యి రూపాయల వరకు ఉండవచ్చని భావిస్తున్నారు. చీరల పంపిణీకి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి ఎస్పీ సింగ్ శనివారం జిల్లా కలెక్టర్ ఎస్.ప్రభాకర్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ తీసుకుని చీరల పంపిణీ వివరాలు వెల్లడించారు. జిల్లాలో అర్హులైన వారి సంఖ్యను జిల్లా అధికారులు సీఎస్‌కు తెలిపారు. ప్రభుత్వం చీరలు పంపిణీ చేస్తామని ప్రకటించడంతో మహిళలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

శ్రీపాద ఎల్లంపల్లికి పెరిగిన వరద

● 20 వేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో

● 12.7 టీఎంసీలకు చేరుకున్న నీటి మట్టం

ఆంధ్రజ్యోతి, పెద్దపల్లి: జిల్లాలో గల శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టులోకి గత రెండు రోజులుగా వరద ప్రవాహం వచ్చి చేరుతున్నది. అల్పపీడన ద్రోణి వల్ల రాష్ట్రంలో కురుస్తున్న వర్షాల వల్ల ప్రాజెక్టులోకి నీళ్లు వస్తున్నాయి. ఎల్లంపల్లి ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటి మట్టం 20.175 టీఎంసీలు కాగా, శనివారం సాయంత్రం వరకు 12.70 టీఎంసీలకు నీటి మట్టం చేరుకున్నది. ఇంకా 20 వేల క్యూసెక్కుల వరద వస్తున్నది. ఆదిలాబాద్ జిల్లా కడెం ప్రాజెక్టు శుక్రవారం నిండడంతో ఉదయమే గేట్లు ఎత్తారు. అక్కడి నుంచి 5 వేల క్యూసెక్కులు, ప్రాజెక్టు భాగాన కోరుట్ల, మెట్‌పల్లి, రాయికల్, ధర్మపురి, తదితర ప్రాంతాల్లో వర్షాలు పడడంతో దాదాపు 15 వేల క్యూసెక్కుల వరద వస్తున్నదని ప్రాజెక్టు ఇఇ సత్యం తెలిపారు. ప్రాజెక్టు నుంచి హైదరాబాద్ తాగునీటి అవసరాలకు, ఎన్టీపీసీ అవసరాలకు 660 క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు. ప్రస్తుతం వస్తున్న వరద ఆదివారం సాయంత్రం అంతే కొనసాగితే ప్రాజెక్టు నీటి మట్టం మరో 2 టీఎంసీలకు పెరుగుతాయని అధికారులు చెబుతున్నారు. వర్షాకాలం ఆరంభమైన నాటి నుంచి వరద రావడం ఇదే ప్రథమం. ఈ సీజన్‌లో ప్రాజెక్టులోకి దాదాపు 3 టీఎంసీల నీళ్లు వచ్చాయి.

29న పట్టణ స్థాయి క్రీడలు

కలెక్టరేట్ : జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ నెల 29న విద్యార్థులకు పెద్దపల్లి పట్టణ స్థాయి కబడ్డీ, పుట్‌బాల్ ఆటల పోటీలను నిర్వహించనున్నట్లు జిల్లా యువజన క్రీడల అధికారి రాజవీరు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పోటీల్లో పాల్గొనే విద్యార్థులు సోమవారం లోగా కలెక్టరేట్‌లోని యువజన క్రీడల అధికారి కార్యాలయంలో నమోదు చేసుకోవాలన్నారు. ఆగస్టు 29న హాకి క్రీడాకారుడు ధ్యాన్‌చంద్ పుట్టిన రోజు సందర్భంగానే జాతీయ క్రీడా దినోత్సవం జరుగుతుందని, మంగళవారం క్రీడా దినోత్సవం సందర్భంగా తెలంగాణ తల్లి విగ్రహం నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహిస్తున్నామన్నారు. 9866833686, 9247196544 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

ఆదర్శ పాఠశాలలో మధ్యాహ్న భోజనం ప్రారంభం

జూలపల్లి : మండలంలోని పెద్దాపూర్ ఆదర్శ పాఠశాలలో శనివారం నేనున్నా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్‌సింగ్ ఇంటర్మీడియట్ విద్యార్థులకు తన సొంత ఖర్చుతో నిత్య మధ్యాహ్న భోజనం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించడం పట్ల తనకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. నాయకులు పల్లె రాములు గౌడ్, సర్పంచ్ కొంజర్ల వెంకటయ్య, ఎస్ఎంసీ చైర్మన్ కాట రవీందర్‌గౌడ్, ప్రిన్సిపాల్ మురళీధర్, కాంతయ్య, మల్లేశం, శ్రీనివాస్, అశోక్ పాల్గొన్నారు.

బస్సు కోసం విద్యార్థుల ధర్నా



ధర్నా చేస్తున్న విద్యార్థులు

సుల్తానాబాద్ : సుల్తానాబాద్ మీదుగా ర్యాకల్‌దేవుపల్లి, ముప్పిరితోట గ్రామాలకు వచ్చే ఆర్టీసీ బస్సు సక్రమంగా రావడం లేదంటూ శనివారం విద్యార్థులు స్థానిక ఆర్టీసీ బస్టాండ్ ఎదుట ధర్నా నిర్వహించారు. నాలుగు రోజుల నుంచి ఈ గ్రామాలకు వెళ్లేందుకు సాయంత్రం పూట వచ్చే ఆర్టీసీ బస్సు సక్రమంగా రావడం లేదని ఆర్టీసీ అధికారులకు తెలిపినా స్పందించడం లేదని విద్యార్థులు వాపోయారు. కరీంనగర్ రెండో డిపో మేనేజర్ లక్ష్మిధర్మ దృష్టికి విద్యార్థుల ధర్నా విషయం తీసుకెళ్లారు. ఆయన హామీ మేరకు రాజీవ్ రహదారిపై విద్యార్థులు చేస్తున్న ఆందోళనను విరమించారు. లక్ష్మి ఫౌండేషన్ అధ్యక్షుడు మడ్లపల్లి రాము, వంశీ, వెంకటేశ్, నాగలక్ష్మి, రమేష్, జ్యోతి, శివ, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలి

పెద్దపల్లి రూరల్ : విద్యార్థులు క్రమశిక్షణతో మెలిగి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ట్రినిటి విద్యాసంస్థల కరస్పాండెంట్ దాసరి ప్రశాంత్‌రెడ్డి ఆకాంక్షించారు. శనివారం మండలంలోని రాఘవాపూర్ రెడ్డి గార్డెన్స్‌లో నిర్వహించిన ట్రినిటి డిగ్రీ విద్యార్థుల పరిచయ్ 2017 కార్యక్రమాన్ని ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులు సామాజిక మాధ్యమాలతో విలువైన సమయం వృథా చేయకుండా విద్యార్జనపై దృష్టి సారించాలన్నారు. ముఖ్యాతిథిగా హాజరైన విద్యావేత్త దాస్యం సేనాధిపతి మాట్లాడారు. విద్యార్థులు నిర్వహించిన సంస్కృతిక ప్రదర్శణలు ఉర్రూతలుగించాయి. ప్రిన్సిపాల్ రాజు, వైస్ ప్రిన్సిపాల్ నీతా రెడ్డి, సిబ్బంది, అధ్యాపకులు అజయ్, నవీన్‌రెడ్డి, రాజమౌళి, బాపురెడ్డి, లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.

నవరాత్రి ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఏసీపీ సింధూశర్మ

పెద్దపల్లి టౌన్: గణపతి నవరాత్రోత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఏసీపీ సింధూశర్మ సూచించారు. శనివారం జిల్లా కేంద్రంలో మండలంలోని గణేష్ మంటప నిర్వాహకులతో సమావేశం నిర్వహించి సూచనలు సలహాలు తీసుకున్న అనంతరం మాట్లాడారు. మంటపాల వద్ద భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించుకోవాలన్నారు. మంటపాల నిర్వాహకులు, మైక్ పర్మిషన్, విద్యుత్ అనుమతులు పొందాలన్నారు. దర్శనానికి వచ్చే మహిళలతో అసభ్యంగా ప్రవర్తించవద్దని పేర్కొన్నారు. రాత్రి పది గంటలకు మైక్‌లు బంద్ చేయాలన్నారు. మంటపాల వద్ద చట్ట వ్యతిరేక కార్యకలపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. పట్టణంలో 96, మండలంలోని గ్రామాల్లో 185 గణేష్ మంటపాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో నగరపంచాయతీ చైర్మెన్ ఎలువాక రాజయ్య, సీఐ ఎడ్ల మహేశ్, ఎస్సై జగదీష్, బాలకిషన్ జాకోటీయ, వేముల రామ్మూర్తి, తబ్రెస్, సాబీర్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

సెర్ఫ్ ఉద్యోగులు ఉద్యమంలో ముందున్నారు



సమ్మెకు మద్ధతు పలుకుతున్న విజయరమణారావు

పెద్దపల్లి టౌన్: కేసీఆర్ ఇచ్చిన పిలుపు మేరకు సెర్ఫ్ ఉద్యోగులు కూడా ఉద్యమంలో ముందుండి పోరాటం చేశారని టీడీపీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు స్పష్టం చేశారు. తమ డిమాండ్లు నెరవేర్చాలంటూ సెర్ఫ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో నిరవధిక సమ్మెకు శనివారం సంఘీభవం తెలిపిన అనంతరం విజయరమణారావు మాట్లాడారు. ఎన్నికల ముందు కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ తదితర ఉద్యోగులందరిని రెగ్యులరైజ్ చేస్తామని ప్రకటించిన కేసీఆర్ ఉద్యోగులను గాలికి వదిలాడన్నారు. పెరిగిన నిత్యావసర సరుకుల ధరలు, ఇంటి అద్దెలు కట్టలేక సెర్ఫ్ ఉద్యోగులు అవస్థలు పడుతున్నారన్నారు. ఉద్యోగ భద్రత, హెల్త్‌కార్డులు, కనీస వేతనం రూ.18,500 కేటాయించాలని కోరుతున్నారని, వీరి న్యాయమైన డిమాండ్లు నెరవేరే వరకు టీడీపీ అండగా నిలుస్తుందన్నారు. రాజు, బొడ్డుపల్లి శ్రీనివాస్, కోల ప్రశాంత్, అక్కపాక తిరుపతి, భూతగడ్డ సంపత్, జగదీష్, తక్కళ్లపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పత్తి రైతులకు నష్ట పరిహారం అందించేందుకు కృషి



రోడ్డు నిర్మాణం కోసం శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే

ఓదెల : నియోజకవర్గంలో ఎండు తెగులు సోకి పంటలను కోల్పోయిన పత్తి రైతులకు నష్టపరిహారం అందించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి అన్నారు. మండలంలోని నాంసానిపల్లి, అబ్బిడిపల్లి గ్రామాల్లో శుక్రవారం 10 లక్షల రూపాయల వ్యయంతో సీఆర్ఆర్, సీడీపీ నిధులతో నిర్మించనున్న సీసీ రోడ్ల నిర్మాణం కోసం ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో 70 శాతం మేరకు అంతర్గత రోడ్లు పూర్తయ్యాయని, మిగితా రోడ్లు త్వరలోనే పూర్తి చేయిస్తానని అన్నారు. ఎల్లంపల్లి నుంచి ఎస్సారెస్పీలోకి నీటిని మళ్లించి, కాలువ ద్వారా వచ్చే ఆగస్టు నుంచి రెండు పసలకు సాగునీరు అందించడం జరుగుతుందన్నారు. క్రమంగా కురుస్తున్న వర్షాల వల్ల పత్తి పంటలకు నష్టం వాటిల్లుతుందని, గ్రామాల్లో వ్యవసాయ అధికారులు పర్యటిస్తున్నారని, వీరి సూచనలు పాటించి పంటలను రక్షించుకోవాలని సూచించారు. ఎంపీపీ గట్టు రమాదేవిశ్రీనివాస్, ఉపాధ్యక్షుడు పోతుగంటి రాజు, సర్పంచ్ కూనారప రేణుకా, ఉపసర్పంచ్ ఓజ్జె శ్రీనివాస్, ఎంపీటీసీ బోడకుంట శంకర్, టీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

నిరుద్యోగ యువకులకు ఉచిత శిక్షణ

కలెక్టరేట్ : డీఆర్‌డీఏ, ఈజీఎంఎం ఆధ్వర్యంలో దీన్‌దయాల్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్య యోజన భారత ప్రభుత్వ పథకం ద్వారా జిల్లాలోని ధర్మారం మండలంనందు కైరోస్ కాంపోజిట్ సర్వీసేస్ ప్రైవేటు లిమిటెడ్ హైదరాబాద్ ఆధ్వర్యంలో గ్రామీణ నిరుద్యోగ యువకులకు ఉచిత శిక్షణ, ఉద్యోగ కల్పన కల్పించనున్నట్లు జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి పశం ప్రేమ్‌కుమార్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నెల 30న ధర్మారం మండల సమాఖ్య కార్యాలయంలో జరిగే స్క్రీనింగ్ టెస్ట్ హాజరుకావాలన్నారు. శిక్షణకు ఎంపికైన అభ్యర్థులు 2 వేలు డిపాజిట్ చేయాలని, శిక్షణ అనంతరం వారికి డిపాజిట్ డబ్బులను తిరిగి చెల్లిస్తారని తెలిపారు. శిక్షణలో హాస్టల్ వసతిని ఉచితంగా అందిచడం జరుగుతుందన్నారు. మరిన్ని వివరాలకు జేఆర్‌పిలు శ్రీనివాస్ పెద్దపల్లి 9948888991, విరస్వామి(మంథని) 9390224419లను సంప్రదించాలని సూచించారు

.టీసీపీఎస్ఈఏ రాష్ట్ర కార్యదర్శిగా చంద్రశేఖర్

పెద్దపల్లి కల్చరల్ : తెలంగాణ కంట్రీబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శిగా ఆకుల చంద్రశేఖర్‌ను నియమించినట్లు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పుప్పాల కృష్ణకుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. కాగాతన నియామకానికి సహకరించిన పుప్పాల కృష్ణకుమార్, హన్మాండ్ల భాస్కర్, లింగం శ్రీనివాస్‌కు చంద్రశేఖర్ కృతజ్ఞతలు తెలిపారు.

బ్రాయిలర్ ధరలు



	వెన్‌కాబ్	సుగుణ
ఫారం ధర	105.00	108.00
విత్‌స్కిన్	146.00	146.00
స్కిన్‌లెస్	170.00	176.00
బోన్‌లెస్	350.00	360.00

కోడిగుడ్ల ధరలు

రైతు ధర	(100)	340.00
రిటేల్	(100)	360.00

పోలీసు హెడ్‌క్వార్టర్స్‌లో.. ఏఆర్ కానిస్టేబుల్ ఆత్మహత్య

● విధులకు వెళుతూ తుపాకీతో కాల్చుకున్న చంద్రయ్య.. ● డిప్రెషన్‌తోనే ఆత్మహత్య.. పోలీసు కమిషనర్





చంద్రయ్య, మృతదేహాన్ని పరిశీలిస్తున్న డీఐజీ రవివర్మ..ఇన్‌సెట్‌లో చంద్రయ్యగౌడ్(ఫైల్)..రోధిస్తున్న భార్య, కుటుంబ సభ్యులు

కరీంనగర్ క్రైం : కరీంనగర్ పోలీసు హెడ్‌క్వార్టర్స్ నిత్యం పోలీసుపహారాలో ఉంటుంది. చీమ చిటుక్కుమన్నా అప్రమత్తమయ్యే పోలీసులు ఒక్కసారిగా తుపాకీ పేలిన శబ్దం వినపడింది.. ఉలిక్కిపడిన పోలీసు అధికారులు, సిబ్బంది తేరుకునేలోపు పక్కనే రక్తపుమడుగులో ఏఆర్ కానిస్టేబుల్ చంద్రయ్య పడిఉన్నాడు. పోలీసు హెడ్‌క్వార్టర్స్‌లో ఆర్మ్‌డ్ రిజర్వు ఫోర్స్ (ఏఆర్) విభాగానికి చెందిన కానిస్టేబుల్ దూలం చంద్రయ్యగౌడ్ (44) తుపాకితో కా ల్చుకుని ఆత్మహత్య చేసుకున్నాడు.

కరీంనగర్ జైలులోని ఖైదీలను ఆసుపత్రికి తీసుకు వెళ్లేందుకు ఎస్కార్ట్ విధులకు హాజరయ్యేందుకు ఆయుధాగారం(బెల్‌ఆఫ్‌ఆర్మ్స్) నుంచి తుపాకిని తీసుకున్న వెంటనే ఆయుధాగారం వెనుకవైపున ఉన్న తన బైక్ వద్దకు వెళ్లిన చంద్రయ్య నోటిలో తు పాకి పెట్టుకుని కాల్చుకున్నాడు. దవడ భాగం నుంచి వెళ్లిన తూటా తల వెనుకభాగంలో నుంచి బయటకు వచ్చింది. తుపాకీలో 20 రౌండ్లు తూటాలు ఉండగా ఒక రౌండ్ మాత్రమే ఫైర్ అయింది. అప్ప డే తుపాకి తీసుకున్న చంద్రయ్యకు తుపాకి శుభ్రం చేయాల్సిన అవసరంలేదు. తుపాకిని 'కాక్' చేయకుండా తూటాలు బయటకు రావు. ఇటువంటి సందర్భంలో మిస్‌ఫైర్ అయ్యే అవకాశం లేదని పోలీసులు నిర్ధారణకు వచ్చారు. చంద్రయ్య తుపాకితో కాల్చుకున్న సమయంలో ఒక కానిస్టేబుల్, మరొక హోంగార్డులు ప్రత్యక్షంగా చూశారు. వారు అక్కడికి వేళ్లే సరికే చంద్రయ్య రక్తపుమడుగులో ప్రాణాలు విడిచాడు. మృతదేహానికి మీటర్ దూరంలో ఖాళీ తూటా పడింది. తుపాకి పేలిన శబ్ధంతో హెడ్‌క్వార్టర్స్‌లో ఉన్న పోలీసులందరకు ఒక్కసారిగా సంఘటనా స్థలానికి చేరుకుని ఉన్నతాధికారులకు సమాచారం అందించారు. అధికారుల సూచనలతో కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. చంద్రయ్య ఆత్మహత్యకు స్పష్టమైన కారణాలు తెలియరావటంలేదు. చంద్రయ్యకు ఆర్థిక ఇబ్బందులు ఏమీలేవని తెలిసింది. విధులకు హాజరయ్యేందుకు రాంనగర్‌లోని ఇంటి నుంచి వెళ్లిన చంద్రయ్య ప్రమాదవశాత్తు ఎస్‌ఎల్‌ఆర్ మిస్‌ఫైర్‌తో మృతి చెందాడని అతడి భార్య కృష్ణ వేణి పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నది. సంఘటనా స్థలాన్ని కరీంనగర్ డీఐజీ సి రవివర్మ, పోలీసు కమిషనర్ విబి కబలాసన్‌రెడ్డి పరిశీలించారు. చంద్రయ్య మృతదేహానికి పంచనామా, పోస్టుమార్టం నిర్వహించిన అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించారు. చంద్రయ్య కొంత కాలంగా డిప్రెషన్‌కులోనయ్యాడని, చికిత్సకూడా తీసుకున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపినట్లు కమిషనర్ తెలిపారు. ఆరేళ్లుగా విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగంలో పనిచేసి ఆగస్టు 1వ తేదీన తిరిగి పోలీసు హెడ్‌క్వార్టర్స్‌లోని ఏఆర్ విభాగంలో రిపోర్ట్ చేశాడని తెలిపారు. విజిలెన్స్ విభాగంలో పనిచేసిన సమయంలో ఇసుకదందాలో తలదూర్చినట్లు స్థానికుల నుంచి ఉన్నతాధికారులకు ఫిర్యాదులు అందగా దీనిపై శాఖాపరంగా విచారణ జరగుతున్నట్లు తెలిసింది. ఈ విషయమై విజిలెన్స్ ఏఎస్పీ వెంకటరెడ్డిని అడగగా అటువంటిదేమి లేదని తెలిపారు. చంద్రయ్యకు భార్య కొడుకు రాహుల్, కూతురు రవినలుండగా కొడుకు, కూతుళ్లు ఇద్దరు ఇంజనీరింగ్ చదువుతున్నారు. చంద్రయ్యది కరీంనగర్ మండలం బావుపేట స్వగ్రామం కాగా కరీంనగర్‌లోని రాంనగర్‌లోనే ఇళ్లు నిర్మించుకుని ఇక్కడే నివాసం ఉంటున్నాడు. ఏఆర్ విభాగంలో 1995లో పోలీసు శాఖలో చేరగా అప్పటి నుంచి ఎక్కువ కాలం పాటు డిఐజి, ఎస్పీ, డిఎస్పీలకు గన్‌మన్‌గా విధులు నిర్వహించాడు. కేసు దర్యాప్తు చేస్తున్నామని కరీంనగర్ ఒకటవ ఠాణా పోలీసులు తెలిపారు.

● నిమిషాల వ్యవధిలోనే విగతజీవిగా..

విధి నిర్వహణ కోసం అప్పుడే ఇంటి నుంచి బయలుదేరిన చంద్రయ్య అంతలోనే మరణించాడనే విషయాన్ని అతని భార్య, కొడుకు, కూతుర్లతో పాటు తల్లి మల్లమ్మ తట్టుకోలేక పోతున్నారు. ఇంటి వద్ద టిఫిన్ పూర్తి చేసి విధులకు వెళుతున్నట్లు చెప్పిన చంద్రయ్య బయలుదేరిన కొద్ది నిమిషాలకే ప్రాణాలు కోల్పోయాడనే వార్త అందటంతో కుటుంబ సభ్యులు ఒక్కసారిగా షాక్‌కు గురయ్యారు. కానిస్టేబుల్ చంద్రయ్య ఆత్మహత్య చేసుకున్న విషయం తెలుసుకున్న పోలీసు కమిషనర్ సిరిసిల్ల వెళ్తూ మార్గమద్యం నుంచి కరీంనగర్‌కు బయలుదేరి వచ్చారు.

● 26 రోజుల్లో 6 రోజులు సెలవు....

ఆరేళ్లుగా విజిలెన్స్ విభాగంలో విధులు నిర్వహించిన చంద్రయ్య ఆగస్టు 1వ తేదీ నుంచి ఆర్మ్‌డ్ రిజర్వుఫోర్స్‌కు తిరిగి వచ్చాడు. అప్పటి నుంచి పోలీసుహెడ్‌క్వార్టర్స్‌లోనే విధులు నిర్వహిస్తున్నాడు. గడిచిన 26 రోజుల్లో 6 రోజులు సెలవుపై వెళ్లగా 19 రోజులు మాత్రమే విధులు నిర్వహించాడు. ఇంతలోనే ఆత్మహత్య చేసుకోవాల్సిన పరిస్థితులు బలమైన కారణాలు ఏమై ఉంటాయనేది తెలియటంలేదు. ఈ మద్య కాలంలో కొంత మూడీగా ఉంటున్నాడని చంద్రయ్య స్నేహితులు చెబుతున్నారు.

● ఆధారాలు సేకరించిన క్లూస్‌టీం...

చంద్రయ్య మృతదేహం వద్ద క్లూస్‌టీం ఆధారాలను సేకరించింది. చంద్రయ్య వేలిల ముద్రలతో పాటు, ఎస్‌ఎల్‌ఆర్ తుపాకిపైన ఉన్న వేలి ముద్రలు, తూటా పేలిన సమయంలో వెలువడిన గన్‌పౌడర్ ఆనవాళ్లను సేకరించి బద్రపరిచారు. ఎస్‌ఎల్‌ఆర్(సెల్ఫ్ లోడింగ్ రైఫిల్)ను సీజ్ చేశారు. సెల్‌ఫోన్ లాక్ చేసి ఉండటంతో చివరి కాల్ ఎవరికి వెళ్లిందనేది తెలియలేదు. సెల్‌ఫోన్‌ను కూడా సీజ్ చేశారు. ఘటనాస్థలంలో సేకరించిన ఆధారాలతో పాటు తుపాకిని ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపించనున్నారు. అనంతరం చంద్రయ్య మృతదేహన్ని కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రిలోని మార్చ్యూరీకి తరలించారు.

● బావుపేటలో అంత్యక్రియలు...

చంద్రయ్య స్వగ్రామం బావుపేటలో శనివారం సాయంత్రం కుటుంబ సభ్యులు అంత్యక్రియలు నిర్వహించారు. అంత్యక్రియలకు గ్రామస్థులు, స్నేహితులు, పోలీసులు భారీ సంఖ్యలో హాజరయ్యారు. కరీంనగర్ ఏఆర్ ఆర్ఐ గంగాధర్, ఆర్‌ఎస్ఐలు చంద్రయ్య కుటుంబ సభ్యులను ఓదార్చారు.

ప్రబలుతున్న విషజ్వరాలు

ఇద్దరు మృతి...



ఏఎన్‌ఎంను అడిగి తెలుసుకుంటున్న విజయరమణరావు

సుల్తానాబాద్: మండలంలోని నారాయణపూర్ అనుబంధ గ్రామమైన కొత్తపేటలో విషజ్వరాలతో ప్రజలు బాధపడుతున్నారు. గత పదిహేను రోజులుగా గ్రామంలో జ్వరాల బాధితులు తీవ్ర అస్వస్థతకు గురై ఆసుపత్రుల పాలవుతున్నారు. వీరికి స్థానికంగా ఎ లాంటి వైద్యసదుపాయం అం దడం లేదు. దళిత వాడలో జ్వరాల ఉధృతి ఎక్కువగా ఉంది. గత నాలుగు రోజుల క్రి తం కల్లెపల్లి రాజమ్మ, జంగం లక్ష్మి అనే ఇద్దరు మహిళలు విషజ్వరాలతో మృతిచెందారని గ్రామస్తులు తెలిపారు. అలాగే మృతిచెందిన జంగం భూమక్క కూడా కరీంనగర్ ఆసుపత్రిలో బాధపడుతూ చికిత్స పొందుతుంది. గ్రామంలో కల్లెపల్లి లక్ష్మయ్య, కల్లెపల్లి రాజయ్యతోపాటు పది మంది జ్వరంతో బాధపడుతున్నారు. మరొకరు కూడా తీవ్ర అస్వస్థతకు గురై కరీంనగర్‌లో చికిత్స పొందుతున్నారని వారు తెలిపారు. గురువారం విషజ్వరాల ఉదంతం వెలుగు చూడగా శనివారం టీడీపీ జిల్లా అధ్యక్షుడు విజయరమణరావు కొత్తపేటకు చేరుకుని బాధితులను పరామర్శించారు. ఈ నేపథ్యంలో శనివారం రోజే పలువురు ఏఎన్‌ఎంలు, డాక్టర్లు కొత్తపేటకు చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. జ్వరాలతో బాధపడుతున్న వారిని గుర్తించి చికిత్సలు అందిస్తున్నారు.

మృతులకు ఐదు లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి

టీడీపీ జిల్లా అధ్యక్షుడు విజయరమణరావు

పదిరోజులుగా కాలనీకి చెందిన ప్రజలు విషజ్వరాలతో అస్వస్థతకు లోనై బాదపడుతున్న ఇద్దరు మహిళలు విషజ్వరాలతో మృతిచెందినా ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకున్న పాపాన పోలేదని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే, టీడీపీ జిల్లా అధ్యక్షుడు విజయరమణరావు విమర్శించారు. కొత్తపేటలో దళిత, బీసీ కాలనీలో శనివారం ఆయన పర్యటించారు. జ్వరాల మూలంగా మృతిచెందిన కల్లెపల్లి రాజమ్మ, జంగం లక్ష్మి కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు. జ్వరాలతో బాధపడుతూ ఇద్దరు మహిళలు మృతిచెందారని వీరికి ప్రభుత్వం 5 లక్షల ఎక్స్‌గ్రేషియాను చెల్లించాలని డిమాండ్ చేశారు. ఆయనవెంట టీడీపీ నాయకులు మాజీ ఎంపీటీసీ రాములు, కిషోర్‌కుమార్, పాల్గొన్నారు.

బ్యాంక్ మేనేజర్‌నంటూ టోకరా..

ఏటీఎం నుంచి రూ. 18వేల డ్రా

మల్యాల : ' హలో నేను బ్యాంక్ మేనేజర్‌ను.. మీ ఏటీఎం కార్డు గడువు ముగుస్తుంది. కార్డు వివరాలు చెబితే పునరుద్ధరిస్తాం'..అంటూ ఓ ప్రభుత్వ ఉద్యోగికి ఫోన్ చేసి ఎంచక్కా రూ. 18వేలు డ్రా చేసుకున్నాడు. మల్యాల మండలం నూకపెల్లి వీఆర్‌వోగా పనిచేస్తున్న మొగిలయ్యకు శుక్రవారం ఓ వ్యక్తి తాను బ్యాంక్ మేనేజర్‌నంటూ ఫోన్ చేశాడు. ఏటీఎం కార్డు గడువు ముగుస్తుందని కార్డు వివరాలు చెబితే పునరుద్ధరిస్తామని చెప్పాడు. దీంతో మొగిలయ్య ఏటీఎం కార్డుకు ఇరువైపులా ఉన్న నెంబర్లు చెప్పాడు. చెప్పిన కాసేపటికి ఓటీపీ వచ్చింది. పాస్‌వర్డ్ చెబుతామని వీఆర్‌వో ఫోన్ చేస్తే రిసీవ్ చేసుకోకుండా, తిరిగి తన ఫోన్ ద్వారా ఓటీపీ నెంబర్ తీసుకున్నాడు. అంతలోనే రూ. 18వేలు బ్యాంక్ ఖాతా నుంచి మూడుసార్లు విత్‌డ్రా చేసినట్లు మెసేజ్ వచ్చింది. దీంతో మొగిలయ్య నిర్ధాంతపోయాడు. వెంటనే విషయాన్ని పోలీసుల దృష్టికి తీసుకువెళ్లాడు. తనకు వచ్చిన ఫోన్‌కు మళ్లీ ట్రై చేయగా అది పనిచేయకపోవడంతో మోసపోయానని గుర్తించాడు.

పోలీసులమంటూ మోసం

మత్తుమందు చల్లి బంగారుగొలుసు అపహరణ

జగిత్యాల టౌన్ : నడుచుకుంటూ వెళ్తున్న ఓ వృద్ధురాలు వద్దకు ఓ గుర్తు తెలియని ఇద్దరు వ్యక్తులు వచ్చారు. తాము పోలీసులమంటూ మాటలు కలిపారు. దొంగలు బాగా ఉన్నారని, మెడలో ఉన్న బంగారుగొలుసు తీసి దాచిపెట్టుకో అంటూ చెప్పారు. ఇంతలోనే ఒక్కసారిగా వృద్ధురాలిపై మత్తు లాంటి పదార్థాలను చల్లి 4తులాల బంగారుగొలుసును అపహరించారు. మల్యాల మండలం మద్దుట్ల గ్రామానికి పీసు నర్సవ్వ తన కూతురు స్వగ్రామమైన జగిత్యాల మండలంలోని మోతె గ్రామానికి వచ్చేందుకు జగిత్యాలకు చేరుకుంది. జగిత్యాల బస్టాండ్ నుంచి తహసీల్ చౌరస్తా వరకు ఆటోలో దిగి తన కూతురు సత్తవ్వ కోసం జంబిగద్దె వైపు వెళ్లింది. వృద్ధురాలిని అనుసరించిన గుర్తు తెలియని ఇద్దరు వ్యక్తులు ద్విచక్రవాహనంపై వచ్చి వృద్ధురాలి మెడలోంచి 4తులాల బంగారుగొలుసును అపహరించుకుపోయారు. మత్తులో నుంచి తేరుకున్న వృద్ధురాలు చోరి జరిగిన విషయం గమనించి లబోదిబోమంది. దీంతో బాధితురాలు పట్టణ పోలీసులను ఆశ్రయించి జరిగిన విషయాన్ని వెల్లడించింది. టౌన్ సీఐ ప్రకాశ్ సీసీ కెమెరాల ఆధారంగా కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

డీసీపీ వాఖ్యలపై ముగిసిన విచారణ

కరీంనగర్ లీగల్: హైకోర్టు పట్ల అనుచిత వాఖ్యలు చేసినట్లు వచ్చిన ఫిర్యాదుపై హైకోర్టు ఆదేశాలతో విచారణ చేపట్టిన జిల్లా జడ్జి పార్థసారధి శనివారం విచారణపూర్తి చేశారు. పెద్దపల్లి డీసీపీ విజయేందర్‌రెడ్డి హైకోర్టు పట్ల అనుచిత వాఖ్యలు చేసినట్లు న్యా యవాది నాగమని, కిషన్‌రావు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్ విచారించిన హైకోర్టు దీనిపై విచారణ జరిపి రెండు నెలల్లో రిపోర్టు పంపించాలని జడ్జికి ఆదేశాలు ఇచ్చింది. హైకోర్టు ఆదేశాలతో ప్రతివాది డీసీపీతో పాటు పిటిషనర్లు నాగమణి, కిషన్‌రావు, తదితరులకు గత నెల 29న హాజరు కావాలని నోటీసులు జారీచేశారు. వారు హజరుకాగా మొదటి విడత ఆ రోజు ప్రారంభించారు. నాలుగు విడతులుగా విచారణ చేపట్టిన జడ్జి పిటిషనర్ల తరుపున 5గురిని విచారించగా ప్రతివాది డీసీపీ తరపున అయిన సహ 4గురి విచారణ శనివారం పూర్తి చేశారు. డీసీపీతో పాటు మిగతా ముగ్గురి, వాంగ్మూలం స్వీకరించిన జడ్జి వారిని క్రాస్ ఎగ్జామినేషన్ పిటిషనర్లు చేయాల్సి ఉండగా పిటిషనర్ నాగమణి హాజరుకాలేక పోతున్నట్లు పిటిషన్ దాఖలు చేయించినా జడ్జి విచారణ నేటితో పూర్తి చేశారు.

వేర్వేరు కారణాలతో ముగ్గురి ఆత్మహత్య



రమేష్ మృతదేహం

కోల్‌సిటీ: గోదావరిఖని గాంధీ నగర్‌లో గురువారం రమేష్ అనే వ్యక్తి జీవితంపై విరక్తి చెంది నిద్ర మాత్రలు మింగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. రమేష్ కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఎన్ని ఆసుపత్రులు తిరిగినా గాయాలు నయం కాకపోవడంతో మనస్థాపానికి గురైన రమేష్ ఇంట్లో ఎవరూ లేని సమయంలో నిద్రమాత్రలు మింగాడు. గమనించిన కుటుంబ సభ్యులు ప్రభుత్వాసుపత్రికి తరలించగా అప్పటికే రమేష్ మృతి చెందాడని వైద్యులు తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

కొడుకు మృతిని జీర్ణించుకోలేక..

యైటింక్లయిన్‌కాలనీ: కన్న కొడుకు మృతిని జీర్ణించుకోలేక ఓవృద్ధురాలు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన శుక్రవారం రాత్రి కాలనీలో చోటుచేసుకున్నది. వెంకట్రావ్‌పల్లె కేకేనగర్‌లో నివసించే పూసాల రాజమ్మ(65) శుక్రవారం రాత్రి ఇంటివెనక పందిరికి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నది. రాజమ్మ ఇద్దరు కుమారుల్లో చిన్న కుమారుడు తిరుపతి హైద్రాబాద్‌లో జులై 7న ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. కొడుకు మరణాన్ని జీర్ణించుకోలేని రాజమ్మ శుక్రవారం ఇంట్లో ఉరివేసుకుని బలవన్మరణానికి పాల్పడింది. మృతురాలి పెద్ద కొడుకు సమ్మయ్య ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెంకటేశ్వర్ తెలిపారు.

ఉద్యోగం రావడం లేదని..

అంతర్గాం: అయోధ్యనగర్‌కు చెందిన ముల్కాళ్ల సంతోష్(25) రామగుండం పట్టణ బీ కాలనీ ఎన్‌టీపీసీ పంప్‌హౌస్‌లో పడి ఆత్మహత్య చేసుకున్నాడ శనివారం రామగుండం ఎస్ఐ రవీందర తెలిపారు. బీటెక్ పూర్తి చేసిన సంతోష్ ఉద్యోగం రావడం లేదని శుక్రవారం ఇంటి నుంచి వెళ్లి ఆత్మహత్య చేసుకున్నాడని, తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

సంక్షోభంలో గ్రానైట్ పరిశ్రమ

● తగ్గిన రూ.100 కోట్ల వ్యాపారం

(ఆంధ్రజ్యోతిప్రతినిధి, కరీంనగర్)
ఒక వైపు ఇండోచైనా సరిహద్దులో కమ్ముకుంటున్న యుద్ధ మేఘాలు, మరోవైపు నవంబర్‌లో చైనాలో జరుగనున్న బ్రిక్స్ సదస్సు, ఇంకోవైపు జీఎస్టీ పోటుతో జిల్లాలో గ్రానైట్ పరిశ్రమ సంక్షోభంలో కూరుకుపోతున్నది. ఇప్పటికే నెలకు వంద కోట్ల మేరకు ఎగుమతులు తగ్గడంతో 40 క్వారీలు మూతపడిపోయాయి. మరికొన్ని క్వారీలు త్వరలో మూతపడడానికి సిద్ధంగా ఉన్నాయి. గ్రానైట్ క్వారీలే కాకుండా వీటి ఆధారంగా నడిచే పాలీషింగ్ ఫ్యాక్టరీలు కూడా సంక్షోభంలో కూరుకుపోతున్నాయి. పాలీష్ చేసిన గ్రానైట్ టైల్స్‌పై 28 శాతం జీఎస్టీ విధించడంతో ఆ పరిశ్రమ మూతదిశగా అడుగులు వేస్తున్నది. గ్రానైట్ వ్యాపారం సంక్షోభంలో పడిపోవడంతో ప్రత్యక్షంగా, పరోక్షంగా వేలాది మంది కార్మికులు ఉపాధికోల్పోయే పరిస్థితులు నెలకొన్నాయి.

● 40 క్వారీలు మూత..

40 క్వారీలు మూత పడడంతో ఇప్పటికే 3,500 మంది కార్మికులు ఉద్యోగాలు కోల్పోయారు. పరోక్షంగా మరో 6వేల మందికిపైగా ఉపాధికి దూరమయ్యారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలో 350 గ్రానైట్ క్వారీలుండగా ప్రధానంగా 140 క్వారీలు బాగా పనిచేస్తూ చైనాకు ఎగుమతి చేసే వారు. ప్రతి నెలా సుమారు 70వేల క్యూబిక్ మీటర్ల గ్రానైట్ రాయిని ఎగుమతి చేసి 140 కోట్ల రూపాయల వ్యాపారం నిర్వహించే వారు. ఈ వ్యాపారంపై ప్రభుత్వానికి కోట్లలో ఆదాయం సమకూరేది. ప్రస్తుతం 40 క్వారీలు మూతపడగా మరో 30 క్వారీలు అదేబాటలో ఉండడంతో సుమారు 100 కోట్ల వ్యాపారం తగ్గిపోయింది. 20 నుంచి 30 వేల క్యూబిక్ మీటర్ల రాయి మాత్రమే ఇప్పుడు ఇక్కడి నుంచి ఎగుమతి అవుతున్నది.

● బ్రిక్స్ సదస్సు నేపథ్యంలో..

ఎగుమతులు తగ్గిపోవడానికి ప్రధాన కారణం నవంబర్‌లో చైనాలోని షామెన్ నగరంలో జరుగనున్న బ్రిక్స్ సదస్సు. బ్రిటీష్, రష్యా, ఇండియా, చైనా, కొరియా, సౌత్‌ఆఫ్రికా దేశాలు సభ్యులుగా ఉన్న బ్రిక్స్ ఉమ్మడి ఆర్థిక ఎజెండాపై నవంబర్‌లో సదస్సు నిర్వహించాలని నిర్ణయించారు. ఆ సదస్సు కోసం చైనా ఇప్పటికే ఏర్పాట్లు ప్రారంభించింది. వివిధ దేశాల నేతలు, ప్రతినిధులు ఈ సదస్సుకు హాజరుకానున్న నేపథ్యంలో పర్యావరణ సమస్య ఎదురుకాకుండా చూసేందుకు చైనాలో ఉన్న సుమారు 30వేల గ్రానైట్ ఫ్యాక్టరీలపై ఆంక్షలు విధించారని సమాచారం. రాత్రి పూట కొన్ని గంటలు మాత్రమే యూనిట్లు పనిచేస్తుండడంతో గ్రానైట్ దిమ్మెల వినియోగం తగ్గి చైనా నుంచి కొనుగోలుదారులు జిల్లాకు రావడం లేదు. దీంతో ఇక్కడ ఎగుమతులు తగ్గాయి. మరోవైపు ఇండో చైనా సరిహద్దులో యుద్ధ మేఘాలు కమ్ముకుంటుండడం కూడా గ్రానైట్ పరిశ్రమపై ప్రభావం చూపిస్తున్నది. ఎప్పుడు యుద్ధం ప్రకటన వచ్చి ఇరుదేశాల మధ్య సంబంధాలు చిక్కుల్లో పడుతాయోనని కొనుగోలుదారులు రాకపోవడం, వచ్చినా ఎగుమతులు చేసేందుకు ఆయా సంస్థలు వెనుకంజ వేస్తుండడం కూడా వ్యాపారం తగ్గిపోవడానికి కారణమవుతున్నది. గ్రానైట్ పరిశ్రమపై ఉన్న జీఎస్‌టీని 14.5శాతం నుంచి 17శాతానికి పెంచడం కూడా కొంత మేరకు వ్యాపారం తగ్గిందని భావిస్తున్నారు.


గ్రానైట్ క్వారీ

● మూసివేత దిశగా పాలీషింగ్ యూనిట్లు..

గ్రానైట్ పరిశ్రమ ఆధారంగా జిల్లాలో గ్రానైట్ పాలీషింగ్ యూనిట్లు పెద్ద సంఖ్యలో నెలకొల్పారు. ఉమ్మడి జిల్లా పరిధిలో 160 పాలీషింగ్ ఫ్యాక్టరీలు ప్రతి నెలా 45 నుంచి 50 కోట్ల రూపాయల వ్యాపారం చేసేవి. గ్రానైట్ క్వారీల నుంచి కొనుగోలు చేసిన దిమ్మెలను ఇక్కడే కటింగ్, పాలీషింగ్ చేసి తెలంగాణలో విక్రయించడమే కాకుండా ఇతర రాష్ట్రాలకు కూడా ఎగుమతి చేసేవి. ఒక్కో ఫ్యాక్టరీ నెలకు 5వేల చదరపు ఫీట్ల చొప్పున టైల్స్ ఉత్పత్తి చేసేవి. 80 లక్షల క్యూబిక్ ఫీట్ల టైల్స్ ఇక్కడి నుంచి ఎగుమతి అయ్యేవి. ఇతర రాష్ట్రాలకు పంపే గ్రానైట్ టైల్స్‌పై 2శాతం పన్ను, స్థానికంగా అమ్మే టైల్స్‌పై 14.5శాతం పన్ను వసూలు చేసేవారు. జీఎస్టీ అమల్లోకి వచ్చిన తర్వాత అన్నిటిని కలిపి 28 శాతం పన్ను విధించడం ప్రారంభించారు. దీంతో జిల్లాలో గ్రానైట్ పాలీషింగ్ ఫ్యాక్టరీల పరిస్థితి కూడా సంక్షోభంలోకి నెట్టివేసినట్లయింది. పలు ఆందోళనలు చేసి ఢిల్లీకి వెళ్లి మంత్రులను కలిసినా జీఎస్టీ తగ్గించకపోవడంతో పాలీషింగ్ ఫ్యాక్టరీల యజమానులు తమ ఆందోళనలను ఉధృతం చేయాలని నిర్ణయించారు. సెప్టెంబర్ 1న రాష్ట్రవ్యాప్తంగా గ్రానైట్ పాలీషింగ్ పరిశ్రమలను మూసివేసి బంద్ పాటించాలని నిర్ణయించారు. సెప్టెంబర్ 9న హైదరాబాద్‌లో జీఎస్టీపై సమావేశం జరుగనున్నందున ఆ రోజు వరకు అక్కడకు చేరుకునేలా పాదయాత్ర నిర్వహించాలని కూడా పాలీషింగ్ యూనిట్ల యజమానులు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. జిల్లాలో అటు గ్రానైట్ క్వారీలు, ఇటు గ్రానైట్ పాలీషింగ్ ఫ్యాక్టరీలు సంక్షోభంలో పడిపోవడంతో ప్రత్యక్ష, పరోక్షంగా సుమారు 30వేల మంది ఉపాధికోల్పోయే పరిస్థితులు నెలకొని ఆందోళనకు గురవుతున్నారు.

ఏఈఈ మృతిపై విచారణ


శ్రీకాంత్ మృతిపై విచారిస్తున్న పంచాయతీరాజ్ ఈఎన్‌సీ

మంచిర్యాల రూరల్: పంచాయతీ రాజ్ విభాగంలో క్వాలిటీ కంట్రోల్ ఏఈఈ దేవి శ్రీకాంత్ మృతికి గల కారణాలపై శనివారం పంచాయతీ రాజ్ ఈఎన్‌సీ(ఇంజనీర్ ఇన్ చీఫ్) సత్యనారాయణరెడ్డి మంచిర్యాల జిల్లా కేంద్రంలో అధికారులతో సమావేశమై విచారణ చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడారు. శ్రీకాంత్ మృతి దురదృష్టకరమన్నారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. సంబంధిత మంత్రితో మాట్లాడి బాధిత కుటుంబీకుల్లో ఒకరికి ఉద్యోగం వచ్చేందుకు కృషి చేస్తానన్నారు. మృతుడు శ్రీకాంత్ సూసైడ్ నోట్‌లో ఈఈపై ఆరోపణ చేశాడని, చట్టపరంగా విచారణ జరుగుతుందని తెలిపారు. జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం ఎండపెల్లి గ్రామానికి వెళ్లి మృతుడి కుటుంబీకులను పరామర్శించినట్లు తెలిపారు. శ్రీకాంత్ మృతిపై శాఖ పరంగా పూర్తి విచారణ జరిపిస్తామని ఈఎన్‌సీ సత్యనారాయణరెడ్డి తెలిపారు. విచారణ ఆదిలాబాద్ ఎస్ఈ రమేష్ ఆధ్వర్యంలో జరుగుతుందని నివేదిక రాగానే చర్యలు తీసుకుంటామని చెప్పారు. సూసైడ్ నోట్ ఆధారంగా పోలీసులు ఇప్పటికే కేసు నమోదు చేశారని తెలిపారు. ఆ విభాగంలోని డీఈ, ఏఈలతో వివరాలు సేకరిస్తున్నామని పేర్కొన్నారు.

బాధిత కుటుంబాలకు 10 లక్షల నష్టపరిహారం చెల్లించాలి

● బీజేపీ జిల్లా అధ్యక్షుడు కాశీపేట లింగయ్య


మాట్లాడుతున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు కాసిపేట లింగయ్య

కలెక్టరేట్: పోలీసుల చేతిలో చిత్రహింసలకు గురైన సిరిసిల్ల జిల్లా నేరెళ్ల గ్రామానికి చెందిన దళితుల కుటుంబాలకు ప్రభుత్వం పది లక్షల నష్టపరిహారం చెల్లించాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు కాశీపేట లింగయ్య డిమాండ్ చేశారు. బీజేపీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు దళిత మోర్చ జిల్లా అధక్షుడు లంక శంకర్ ఆధ్వర్యంలో శనివారం కలెక్టరేట్ ఎదుట నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో దళితులపై దాడులు అధికమయ్యాయని ఆందోళన వ్యక్తంచేశారు. జొంపల్లి ఘటన, నేరెళ్ల ఘటన, మంథని మధుకర్ హత్య లాంటివి అనేకం జరుగుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడంలేదని విమర్శించారు. నేరెళ్ల ఘటనలో ఎస్పీని, ఉన్నత అధికారులను సస్పెండ్ చేయవపోవడంపై మంత్రి కేటీఆర్ హస్తం ఉందని ఆరోపించారు. దళితులపై థర్డ్‌డిగ్రీ ప్రయోగించిన ఉన్నతాధికారులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేసి శాఖపరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కన్నం అంజయ్య, మీస అర్జున్‌రావు, క్యాతం వెంకటరమణ, నాయకులు పిన్నింటిరాజు, కుమ్మరి తిరుపతి, శంకర్, రాజు, కొండల్, పల్లె సదానందం, క్రాంతి, కరుణాకర్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

'శిక్షలు పడకపోవడంతో రెచ్చిపోతున్నారు'..


వెల్గటూర్: దళితులపై గతంలో జరిగిన దాడులకు కారణమైన వారికి శిక్షలు పడకపోవడంతో రెచ్చిపోతున్నారని మాజీ జడ్పీ చైర్మెన్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ దుయ్యబట్టారు. నేరెళ్ల, మంథనితో పాటు బోనగిరి, పెద్దపెల్లి, నిజామాబాద్ జిల్లాల్లో దళితులపై దాడి చేసిన వారికి ఇప్పటికీ శిక్ష పడలేదని గుర్తుచేశారు. దళిత నియోజకవర్గం ధర్మపురికి ఎమ్మెల్యే కొప్పుల ఈశ్వర్, ఎంపీ బాల్క సుమన్, మాజీ ఎంపీ ప్రస్తుత రాష్ట్ర సలహాదారు వివేక్ ఉన్నత స్థానాల్లో ఉన్నా, యువ ఇంజనీర్ మృతికి కారణమైన ఈఈ రమణారెడ్డిపై చర్యలు చేపట్టలేకపోతున్నారని విమర్శించారు. సోమవారంలోపు చర్యలు చేపట్టకపోతే మంగళవారం పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కన్నం అంజయ్య మాట్లాడుతూ జాతీయ ఎస్సీఎస్టీ కమిటీ మెంబర్ రాములుకు ఫిర్యాదు చేసి శ్రీకాంత్ కుటుంబాన్ని ఆదుకొని, ఈఈపై చర్యలు చేపట్టాలని కోరనున్నట్లు తెలిపారు. సీపీఎం జిల్లా కార్యదర్శి బూతం సారంగపాణి మాట్లాడుతూ ఈఈని సస్పెండ్ చేయాలని, శ్రీకాంత్ కుటుంబానికి రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈఈ రమణారెడ్డిని ఇప్పటి వరకు శిక్షించకపోవడం ప్రభుత్వ అసమర్థత అని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి జాడి బాల్ రెడ్డి విమర్శించారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 1, 9


మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): ఆర్థిక విషయాల్లో సన్నిహితుల సహకారం లభిస్తుంది. మెడికల్ క్లెయిములు మంజూరవుతాయి. పెట్టుబడులు లాభిస్తాయి. వైద్యం, పరిశ్రమలు, హోటల్ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం.


వృషభరాశి: (ఏప్రిల్21-మే20): స్పెక్యులేషన్లు లాభిస్తాయి. ప్రియతముల కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. శుభకార్యాల్లో పాల్గొంటారు. శ్రీవారు, శ్రీమతి విషయాల్లో శుభపరిణామాలు సంభవం.


మిథునరాశి: (మే21-జూన్21): పరిశ్రమలు, వ్యవసాయం, రిటైల్ రంగాల వారికి ప్రోత్సాహకరం. కుటుంబ సభ్యుల ఆరోగ్యం మెరుగవుతుంది. వృత్తి, వ్యాపారాల్లో శుభపరిణామాలు చోటుచేసుకుంటాయి. రియల్ ఎస్టేట్ రంగంలోని వారికి శుభప్రదం.


కర్కాటకరాశి: (జూన్22-జూలై23): సంకల్పం నెరవేరుతుంది. స్టేషనరీ, ఏజెన్సీలు, రవాణా, విద్యా సంస్థలకు చెందిన వారు సృజనాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. ప్రేమానుబంధాలు బలపడతాయి. విద్యార్థులకు శుభప్రదం.


సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. కుటుంబ సభ్యుల కోసం విలువైన కొనుగోలు చేస్తారు. ఆర్థిక విషయాలను సమీక్షించుకుంటారు.


కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): ప్రయాణాలు, చర్చలకు సంబంధించి ముఖ్య నిర్ణయాలు తీసుకుంటారు. సోదరీసోదరుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. విద్యార్థులు ప్రోత్సాహకరం. ఒక సమాచారం ఉల్లాసం కలిగిస్తుంది.


తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): పొదుపు పథకాలు, పెట్టుబడులకు సంబంధించిన సమాచారం సేకరిస్తారు. సినీ, రాజకీయ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. దీర్ఘకాలిక పెట్టుబడులు లాభిస్తాయి. సంకల్పం నెరవేరుతుంది.


వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ఉన్నత విద్య, విదేశీవ్యవహారాలకు అనుకూలం. రాజకీయ, సినీ రంగాల వారు గతాన్ని సమీక్షించుకుంటారు. ప్రయాణాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు, చర్చలు ఆనందం కలిగిస్తాయి. పెట్టుబడుల్లో జాగ్రత్త అవసరం.


ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): సినీ, రాజకీయ రంగాల వారు గౌరవ మన్ననలు అందుకుంటారు. పెద్దల సహకారంతో ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాల్లో సత్ఫలితాలు సాధిస్తారు. ప్రముఖును కలుసుకుంటారు.


మకరరాశి(డిసెంబర్22-జనవరి21): ఆర్థికపరమైన సమావేశాలు, చర్చలు ఫలిస్తాయి. బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. సంకల్పం నెరవేరుతుంది. సహకార సంఘాలు, యూనియన్‌లకు చెందిన పనుల్లో లక్ష్యాలు సాధిస్తారు.


కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): ఇంక్రిమెంట్లు అందుకుంటారు. వ్యాపార రంగంలోని వారికి ఆర్థికంగా లాభిస్తుంది. పింఛన్, బీమా, మ్యూచ్యువల్ ఫండ్ రంగాల వారికి ప్రోత్సాహకరం. రుణ ప్రయత్నాల్లో పెద్దల సహకారం లభిస్తుంది.


మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): వేడుకలు, శుభకార్యాల్లో కీలక పాత్ర పోషిస్తారు. శ్రీవారు, శ్రీమతి విషయాల్లో శుభపరిణామాలు సంభవం. న్యాయం, బోధన, కమ్యూనికేషన్ రంగాల వారికి ప్రోత్సాహకరంగా ఉంటుంది. సంకల్పం నెరవేరుతుంది.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

సేవా సమితి ఆధ్వర్యంలో ఆర్మీ ర్యాలీ కోసం శిక్షణ

శ్రీరాంపూర్: సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో ఆర్మీ ర్యాలీ కోసం ప్రత్యేక శిక్షణ ఇస్తామని డీవైజీఎం పర్సనల్ చిత్తరంజన్‌కుమార్ పేర్కొన్నారు. శనివారం ఆయన శ్రీరాంపూర్‌లో విలేకరులతో మాట్లాడారు. నవంబర్ 1నుంచి 10వ తేదీ వరకు కరీంనగర్‌లో జరిగే ఆర్మీ ర్యాలీ ఉంటుందన్నారు. ఇందులో పాల్గొనే అభ్యర్థులు సెప్టెంబర్ 1నుంచి అక్టోబర్ 16వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలన్నారు. సింగరేణి కార్మికుల, రిటైర్డు కార్మికుల పిల్లలు, సంస్థ ద్వారా ఇండ్లు, భూములు కోల్పోయిన వారి పిల్లలు అర్హులన్నారు.

వేతన సవరణపై అవగాహన ఒప్పందం

● మినిమమ్ గ్యారంటీ బెనిఫిట్ రూ.4,899 ● అలవెన్సులపై మరో మారు చర్చలు ● 31న తుది ఒప్పందం

గోదావరిఖని: బొగ్గు గని కార్మికుల 10వ వేతన సవరణపై అవగాహన ఒప్పందం జరిగింది. ఈ నెల 25న ఢిల్లీలో కార్మిక సంఘాలకు, యాజమాన్యాలకు మధ్య ఎంఓయూ కుదిరింది. ప్రస్తుత బేసిక్ ఈడీఏ, ఎస్‌డీఏ, అటెండెన్స్ బోనస్‌లపై 20శాతం మినిమమ్ గ్యారంటీ బెనిఫిట్ ఇవ్వనున్నారు. 9వ వేజ్‌బోర్డులో మొదటి కేటగిరి కార్మికులకు రూ.3513.19 మినిమమ్ గ్యారంటీ బెనిఫిట్ ఉండగా 10వ వేజ్‌బోర్డులో రూ.4,899.03గా మొదటి కేటగిరి వేతనం పెరగనుంది. డీఏను 100శాతం స్థిరీకరిస్తారు. వార్షిక ఇంక్రిమెంట్లను బేసిక్‌పై 3శాతం ఇవ్వనున్నారు. జూన్ 30, 2016నాటి బేసిక్‌పై 12.5శాతం అండర్ గ్రౌండ్ అలవెన్సు తీసుకుని దానిపై 20శాతం పెంచి లెక్కకడతారు. అలాగే 4 శాతం స్పెషల్ అలవెన్సు ఇవ్వనున్నారు. జూలై 1, 2016 నాటి బేసిక్‌పై 2శాతం హెచ్‌ఆర్‌ఏ గ్రామీణ ప్రాంతాలకు, 10శాతం మున్సిపల్ ప్రాంతాలకు ఇవ్వనున్నారు. సెప్టెంబర్ 19 నుంచి కొత్త హెచ్‌ఆర్‌ఏను అమలు పరుస్తారు. ఈనెల 31న అలవెన్సులపై నిర్ణయం తీసుకుంటారు. అదే రోజు పూర్తిస్థాయి ఒప్పందం చేసుకోనున్నట్లు ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి సీతారామయ్య పేర్కొన్నారు.

అంతర్గత కుమ్ములాటలతో కాలం వెల్లదీసిన టీబీజీకేఎస్

● హెచ్‌ఎంఎస్ ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్



కాసిపేట గేట్ మీటింగ్‌లో మాట్లాడుతున్న రియాజ్ అహ్మద్

కాసిపేట: గుర్తింపు సంఘం టీబీజీకేఎస్ అంతర్గత కుమ్ములాటలతోనే పదవీ కాలం ముగించుకుందని హెచ్‌ఎంఎస్ ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్ అన్నారు. శనివారం మందమర్రి డివిజన్ పరిధిలోని కాసిపేట గని గేట్ మీటింగ్‌కు అతిథిగా హాజరై మాట్లాడుతూ గతంలో గెలిచిన ఐఎన్‌టీయూసీ, ఏఐటీయూసీ కార్మిక సంఘాలు కార్మికులకు చేసింది ఏమీ లేదన్నారు. టీబీజీకేఎస్ వారసత్వ ఉద్యోగాలు ఇస్తామని చెప్పి కార్మికులకు తీరని నష్టం చేసిందన్నారు. ఈ సారి గుర్తింపు సంఘం ఎన్నికల్లో కార్మికులందరు హెచ్‌ఎంఎస్‌ను బలపర్చాలని ఆయన కోరారు. కార్యక్రమంలో హెచ్‌ఎంఎస్ మందమర్రి ఏరియా ఉపాధ్యక్షుడు భోనాల శ్రీనివాస్, కేంద్ర కార్యదర్శి జీవన్ జోయెల్, నాయకులు మణిరాంసింగ్, శ్రీనివాస్‌రెడ్డి, సుధర్శన్, లక్ష్మణ్, అల్తాఫ్, శ్రీనివాస్, మోహినోద్దీన్, రాంమోహన్ పాల్గొన్నారు.

● లాభాలను తక్కువ చేసి..

గోదావరిఖని: సింగరేణి యాజమాన్యం 2016-17 ఆర్థిక సంవత్సరం లాభాలను తక్కువ చేసి చూపించడం సరికాదని హెచ్‌ఎంఎస్ ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్ అన్నారు. శనివారం స్థానిక సింగరేణి ఏరియా ఆసుపత్రిలో గేట్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా రియాజ్ మాట్లాడుతూ గత ఏడాది కంటే రెండు లక్షల టన్నులు ఉత్పత్తి అదనంగా సాధించినప్పటికీ లాభాలు మాత్రం తక్కువ వచ్చాయని ప్రకటించడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. సమావేశంలో నాయకులు యాదగిరి సత్తయ్య, దార సుశీల, షబ్బీర్ అహ్మద్, దశరథంగౌడ్, వీరస్వామి, రమేష్, గంగారాం, శ్రీనివాస్, రామలక్ష్మి, విజయలక్ష్మి, సునీత,విజయ్, జమీర్, రాంచందర్ పాల్గొన్నారు.

31న పదవీ విరమణ చేయనున్న సీఐఎల్ సీఎండీ

ఆంధ్రజ్యోతి, మంచిర్యాల: ప్రస్తుత కోలిండియా సీఎండీ, ఐఏఎస్ అధికారి సుతీర్థ భట్టాచార్య ఈనెల 31న పదవీ విరమణ గావించనున్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణకు సంబంధించి 1985 ఐఏఎస్ క్యాడర్ అయిన భట్టాచార్య రాష్ట్రంలో కీలకమైన డిపార్ట్‌మెంట్‌లలో కార్యదర్శి, ప్రిన్సిపాల్ కార్యదర్శి హోదాలలో పనిచేశారు. సింగరేణిలో సీఎండీగా, విద్యుత్ శాఖలో అటు ఇరిగేషన్ విభాగంలో, నిజాం షుగర్స్‌లో, కమిషనర్ ఆఫ్ ఇండస్ట్రీస్‌లలోనూ పనిచేశారు. 2014లో కోలిండియా సీఎండీగా ఎంపికయ్యారు.ఆయన పదవీ విరమణ కాకముందే బొగ్గుగని కార్మికుల పదవ వేతన ఒప్పందం జరగాలని పట్టుదలతో ఉన్నారు. దీంతో ఈనెల 31కి కోలిండియాలోనే జేబీసీసీఐ-10 సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఇదే రోజు ఆయనకు వీడ్కోలు సమావేశం ఉంటుందని సమాచారం.

వేతన ఒప్పందంలో జాతీయ సంఘాలు విఫలం

తాండూర్: 10వ వేతన ఒప్పందంలో జాతీయ సంఘాలు ఘోరంగా విఫలమయ్యాయని టీబీజీకేఎస్ ఏరియా కార్యదర్శి మంగీలాల్ విమర్శించారు. శనివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. జాతీయ సంఘాలు లోపాయికారి ఒప్పందం చేసుకొని కార్మికులకు నష్టం చేకూర్చాయన్నారు. ఏడు రోజుల పని దినాలను తాము వ్యతిరేకిస్తున్నామన్నారు. సమావేశంలో నాయకులు సంపత్, వెంకటేష్, రాజాబాబు, నర్సయ్య, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

'బదిలీ వర్కర్లకు న్యాయం చేయడంలో విఫలం'

శ్రీరాంపూర్: ఏఐటీయూసీ బదిలీ వర్కర్లను పర్మినెంట్ చేయడలో తీరని అన్యాయం చేసిందని హెచ్‌ఎంఎస్ ఉపాధ్యక్షుడు పేరం రమేష్ పేర్కొన్నారు. శనివారం శ్రీరాంపూర్‌లోని ఆర్కే-5గని గేట్ మీటింగ్‌లో పాల్గొని మాట్లాడారు. కార్మికుల సమస్యలపై హెచ్‌ఎంఎస్ చిత్తశుద్ధితో ఉందన్నారు. కార్యక్రమంలో కేంద్ర ఉపాధ్యక్షుడు యాదగిరి సత్తయ్య, బిక్షపతి, కరీముల్లా, తిరుపతిగౌడ్, పొగాకు రమేష్, ముప్పారపు రాజేంద్రప్రసాద్, వినయ్‌కుమార్, గడ్డం మల్లయ్య, బుచ్చిరెడ్డి, కొమ్ము వెంకన్న, కాల్వ శ్రీనివాస్, అశోక్‌కుమార్, నూనేటి శ్రీనివాస్ పాల్గొన్నారు.

అసత్య ప్రకటనలు

మానుకోవాలి

● ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి ఎల్లయ్య

గోదావరిఖని: టీఎన్‌టీయూసీ నాయకుడు పెద్దపల్లి సత్యనారాయణ అసత్యప్రకటనలు చేయడం మానుకోవాలని ఏఐటీయూసీ ఆర్‌జీ-1 బ్రాంచ్ కార్యదర్శి మడ్డి ఎల్లయ్య ఒక ప్రకటనలో హెచ్చరించారు. వారసత్వ ఉద్యోగాలు పోగొట్టామని ప్రచారం చేయడం సరికాదని, 2012లో ఎందుకు నోరు మెదపలేదని ప్రశ్నించారు. భవిష్యత్‌లో కొనాగించాలని చేసుకున్న ఒప్పందంలో అన్నీ కార్మిక సంఘాలు సంతకాలు చేస్తే తమ యూనియన్‌ను బదనాం చేయడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. అలాగే కోడ్ ఆఫ్ డిసిప్లీన్ మార్చకుండా తాము ఎన్నికల కోసం ఆరాట పడుతున్నామని సీఐటీయూ నాయకుడు రాజిరెడ్డి విమర్శించడం సరికాదని, ఎన్నికల్లో నిలబడవద్దనే హక్కు ఎవరికి లేదన్నారు.

సీఐటీయూను గెలిపిస్తేనే జేబీసీసీఐ ఒప్పందాలు అమలు



గేట్ మీటింగ్‌లో మాట్లాడుతున్న రాజారెడ్డి

గోదావరిఖని: సింగరేణి గుర్తింపు ఎన్నిక ల్లో సీఐటీయూను గెలిపిస్తేనే సింగరేణిలో జేబీసీసీఐ ఒప్పందాలు అమలవుతాయని ఆ యూనియన్ అధ్యక్షుడు టీ రాజారెడ్డి ధీమా వ్యక్తం చేశారు. శనివారం ఆర్‌జీ-1 జీడీకే 11వ గనిలో గేట్ మీటింగ్ నిర్వహించారు. ఈ సం దర్భంగా రాజారెడ్డి మాట్లాడుతూ జేబీసీసీఐ ఒప్పందాలు అమలు చేయడంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలు పూర్తిగా విఫలమయ్యా యని విమర్శించారు. పెర్క్స్‌పై ఇన్‌కంటాక్స్ రిటర్న్స్, మైనింగ్ టెక్నీషియన్, ఎస్‌అండ్‌పీసీ, పారామెడికల్, సాప్లింగ్ మజ్దూర్ కార్మికులకు క్యాడర్ స్కీమ్ అమలుపై ఏ కార్మిక సంఘం ఎందుకు నోరు మెదపడం లేదని, ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. 10వ వేతన ఒప్పందం విషయంలో బీజేపీ ప్రభుత్వం జాప్యం చేస్తుందని విమర్శించారు. ఈ విషయంలో జాతీయ కార్మిక సంఘాలు ఐక్యంగా ఉన్నట్టు రాజారెడ్డి చెప్పారు. సమావే శంలో నాయకులు టీ నరహరిరావు, మెండె శ్రీనివాస్, కృష్ణ, కనకయ్య, మల్లయ్య, మొండ య్య, తిరుపతి, సురేష్‌బాబు పాల్గొన్నారు.

వివిధ ఏరియాల్లో పోలింగ్ బూత్‌ల పరిశీలన



శ్రీరాంపూర్‌లో పోలింగ్ కేంద్రాలను పరిశీలిస్తున్న అధికారులు

శ్రీరాంపూర్: సింగరేణిలో అక్టోబర్ 5న జరిగే గుర్తింపు సంఘం ఎన్నికల సందర్భంగా శనివారం శ్రీరాంపూర్ ఇన్‌చార్జి జీఎం సత్యనారాయణ పోలింగ్ బూత్‌లను పరిశీలించారు. ఏరియాలోని వివిధ గనులు, విభాగాల్లో పోలింగ్ బూత్‌ల ఏర్పాటుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులకు సూచనలు చేశారు. ఆర్కే-5, ఆర్కే-6, ఆర్కే-7, ఆర్కేన్యూటెక్, స్టోర్స్, వర్క్‌షాప్, ఎస్సార్పీ-1, ఓసీపీలో పోలింగ్ బూత్‌ల ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో కార్మికులు ఓట్లు వేసేందుకు పోలింగ్ బూత్‌లు అనుకూలంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో డీవైజీఎం పర్సనల్ చిత్తరంజన్‌కుమార్, పర్సనల్ మేనేజర్ కిరణ్‌కుమార్, గని మేనేజర్ సత్యనారాయణ, సెక్యూరిటి అధికారి షఫీ, పీఎం తుకారాం, పీఆర్‌ఏ సంపత్‌కుమార్ పాల్గొన్నారు.

రామగిరి: సింగరేణి సంస్థ ఆర్జీ-3, ఏపీఏలో నిర్వహించే సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల ఏర్పాట్లను శనివారం ఆర్జీ-3 ఎస్‌వోటూ జీఎం శ్రీనివాస్ పరిశీలించారు. అక్టోబర్ 5న నిర్వహించే ఎన్నికలకు గాను ఆర్జీ-3, ఏపీఏలలో 5500 కార్మికుల ఓట్లు ఉన్న నేపథ్యంలో ఎన్నికలకు సంబంధించిన పోలింగ్ బూత్‌ల ఏర్పాట్లను పరిశీలన జరిపారు. జిడికే 10వ గనిలో 1051 ఓట్లు ఉండగా వారికి ఫీట్ కార్యాలయం వద్ద, ఏఎల్‌పిలో 1335 మంది కార్మికులు తమ ఓటు హక్కును వినియోగించుకొనేందుకు నూతనంగా నిర్మాణం చేపట్టిన వెల్ఫేర్‌సెక్షన్ కార్యాలయంలో రెండు బూత్‌లను ఏర్పాటు చేయనున్నట్లు ఎస్‌వో తెలిపారు. ఆర్జీ-3, జీఎం ఆఫీస్, ఎస్‌అండ్‌పీసీ, ఎమ్‌విటిసీ కార్యాలయాల్లో పనిచేసే ఉద్యోగులకు ఎస్‌అండ్‌పీసీ కార్యాలయంలో బూత్ ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో డీజీఎం (సివిల్) నాగేశ్వర్‌రావు, పర్సనల్ మేనేజర్ శ్రీనివాస్, ఎస్‌ఎస్‌వో లక్ష్మీనారయణ, సీనియర్ పీవో మారుతీ పాల్గొన్నారు.

యైటింక్లయిన్‌కాలనీ: గుర్తింపు సంఘం ఎన్నికల నిర్వహణకు ఆర్జీ-3 డివిజన్ ఓసీపీ -1లో పోలింగ్ బూత్‌ల ఏర్పాట్లను శనివారం అధికారులు పరిశీలించారు. ఆర్జీ-3, ఏపీఏ డివిజన్లలో 5,500 మంది ఓటర్లు ఉండగా ఓసీపీ-1 ప్రాజెక్టులో 1527 మంది ఉన్నారు. వీరు ఓట్లు వేయడానికి వీలుగా ప్రాజెక్టులో రెండు పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడానికి అధికారులు నిర్ణయించారు. ఆపరేషన్స్ విభాగంలో పనిచేసే కార్మికులకు డ్రాగ్‌లైన్ సెక్షన్‌లో, సీహెచ్‌పీ, నాన్‌ఆపరేషన్ విభాగాల్లో పనిచేసే కార్మికుల కోసం పీఓ కార్యాలయం కాన్ఫరెన్స్‌హాల్‌లో పోలింగ్ కేంద్రాలను ఏ ర్పాటు చేయడానికి నిర్ణయించారు. పరిశీలించిన వారిలో ఎస్‌ఓటూ జీఎం శ్రీనివాసు, సివిల్ డీజీఎం నాగేశ్వరరావు, పర్సనల్ మేనేజర్ శ్రీనివాస్, ఎస్‌ఎస్‌ఓ లక్ష్మీనారాయణ ఉన్నారు.

'సూపర్‌వైజర్ల సమస్యల పరిష్కారానికి కృషి'

శ్రీరాంపూర్: శ్రీరాంపూర్ ఏరియాలోని ఎలక్ట్రికల్, మెకానికల్ సూపర్‌వైజర్ల సమస్యల పరిష్కారం కృషి చేస్తామని ఏఐటీయూసీ కేంద్ర కార్యదర్శి ముస్కె సమ్మయ్య పేర్కొన్నారు. శనివారం శ్రీరాంపూర్‌లోని అన్ని గనులు, డిపార్టుమెంట్లను సందర్శించి ఎలక్ట్రికల్, మెకానికల్ సూపర్‌వైజర్లను కలుసుకుని సమస్యలు అడిగి తెలుసుకుని మాట్లాడారు. ఈఅండ్‌ఎం సూపర్‌వైజర్లకు క్యాడర్‌స్కీం, చార్జిఅలవెన్సు, ఏరియా ఫిక్షేషన్, తదితర హక్కుల సాధనకు కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ నెల 27న శ్రీరాంపూర్‌లోని నర్సయ్య భవన్‌లో బెల్లంపల్లి రీజియన్ ఈఅండ్‌ఎం సూపర్‌వైజర్ల సమావేశం నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో కార్యదర్శులు బాజీసైదా, కిషన్‌రావు, ట్రేడ్స్‌మెన్ ఇన్‌చార్జి వేణుమాధవ్, నాయకులు రాజన్న, పోశం, మురళీచౌదరి, ప్రసాదరెడ్డి, నాగభూషణం, శంకరయ్య పాల్గొన్నారు.

'సీఎస్పీ కార్మికుల స్ఫూర్తి అభినందనీయం'


రామకృష్ణాపూర్: మందమర్రి ఏరియాలో రామకృష్ణాపూర్ సీఎస్పీ కార్మికుల లక్ష్యసాధన కోసం పనిచేస్తున్నారని వారి స్ఫూర్తి అభినందనీయమని మందమర్రి ఏరియా జీఎం రాఘవులు అన్నారు. శనివారం సీఎస్పీ ప్రారంభించి 40 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. సీఎస్పీ నుంచి మంచి ఫలితాలు సాధిస్తున్నామని సింగరేణి వ్యాప్తంగా కార్మికులు పెద్ద మొత్తంలో బొగ్గు సరఫరా చేసినందుకు గాను సీఎండీ శ్రీధర్ చేతుల మీదుగా నగదు బహుమతి సాధించామంటే ఇక్కడ పనిచేస్తున్న కార్మికుల స్ఫూర్తేనని తెలిపారు. కార్యక్రమంలో ఏజీఎం మూర్తి, సీఎస్‌పీ ఎస్‌ఈ సురేష్, గుర్తింపు సంఘం మందమర్రి ఏరియా ఉపాధ్యక్షులు మేడిపల్లి సంపత్, సీఎస్పీ ఫిట్ కార్యదర్శి శ్రీనివాస్, సీఎస్పీ అధికారులు శివరామకృష్ణా, హరిరామకృష్ణా, గుర్తింపు సంఘం నాయకులు లక్ష్మణ్, ఎల్లయ్య, బొంగోని శంకర్ పాల్గొన్నారు.

'సమస్యల పరిష్కారంలో గుర్తింపు సంఘం విఫలం'

మందమర్రి: కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో గుర్తింపు సంఘం పూర్తిగా విఫలమైందని హెచ్‌ఎంఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు బోనాల శ్రీనివాస్, కేంద్రకమిటి నాయకులు జీవన్‌జోయల్ పేర్కొన్నారు. శనివారం ఏరియాలోని కేకే5 గని వద్ద కార్మికులను కలిసి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో కార్మిక విద్రోహ సంఘాలకు గుణపాఠం చెప్పాలని, కార్మికుల హక్కుల కోసం పోరాడుతున్న తమ యూనియన్‌ను గెలిపించాలన్నారు. తమను గెలిపిస్తేనే కార్మికులకు అన్ని రకాలుగా మేలు జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో హెచ్‌ఎంఎస్ నాయకులు పాల్గొన్నారు.

రికార్డుల జ్యోతి

● ప్రతిభ ఉన్న వారి కోసమే ఈ ప్రయత్నం
● ప్రతిభకు గుర్తింపునిచ్చేదే రికార్డు
● అవార్డులు, రివార్డులే కళాకారులకు అన్నీ...
● కూచిపూడిలో డాక్టరేట్ అందుకోవడం సంతోషం
● ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డు
ఉమ్మడి కరీంనగర్ జిల్లా కో ఆర్డినేటర్ డాక్టర్ రంగా జ్యోతి





ఇంటర్వ్యూ

గోదావరిఖని: నేను కళాకారిణిగా ప్రదర్శనలిచ్చాను.. కూచిపూడి నాట్యంలో పలు ప్రదర్శనలిచ్చి అవార్డులు అందుకున్నా... రికార్డు పొందాను... అలా రికార్డు నేనొక్కదానినే కాదు... నా లాంటి వారు ఎంతోమంది ప్రతిభ కలిగిన వారున్నారు... వారందరికీ ఈ అవార్డులో చోటు దక్కాలనే నా తపన. కళాకారిణిగా కళాకారులకు తృప్తినిచ్చేది అవార్డులు, రికార్డులే. ప్రతిభ కలిగిన కళాకారులను ప్రోత్సహించాలని ముందుకెళుతున్నా. రెండేళ్ల క్రితం వండర్ బుక్ ఆఫ్ రికార్డ్ సంస్థలో కో ఆర్డినేటర్‌గా మొదలైన నా ప్రయాణం ఇప్పటి వరకు 12అంశాలలో రికార్డు నమోదు చేశాం. ఇంకా రికార్డు చేసేందుకు ప్రయత్నం చేస్తున్నాం అంటూ పెద్దపల్లి జిల్లా గోదావరిఖనికి చెందిన ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డు సంస్థ ఉమ్మడి కరీంనగర్ జిల్లా కో ఆర్డినేటర్ డాక్టర్ రంగ జ్యోతితో 'ఆంధ్రజ్యోతి' ప్రత్యేక ఇంటర్వ్యూ.

ప్రశ్న: ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్ కో ఆర్డినేటర్‌గా మీ ప్రయాణం ఎప్పుడు మొదలైంది. ఎలా అవకాశం వచ్చింది?

జ: రెండేళ్ల క్రితం నుంచి ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్‌లో కో ఆర్డినేటర్‌గా పని చేస్తున్నాను. కరీంనగర్‌లో 600 సభ్యులతో ఒక వండర్ బుక్ రికార్డుకు కరీంనగర్ ఆర్గనైజర్ వారు నర్తకిగా ఎంపిక చేశారు. ఆ సమయంలో నేను పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీలో కూచిపూడిలో పీజీ కోర్సు చేరాను. నేను ఆర్గనైజర్ కోసం దరఖాస్తు చేసుకున్నాను. ఆ సమయంలో తెలంగాణ రాష్ట్రంలో నేను ఒక్కదానిని కావడం, అర్హతలు ఉండడంతో ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు కో ఆర్డినేటర్‌గా అవకాశం వచ్చింది.

ప్రశ్న: ఈ వండర్ బుక్ ఆఫ్ రికార్డు సంస్థ ఎక్కడిది?

జ: లండన్‌కు చెందిన సంస్థ ఇది. ఈ సంస్థను డాక్టర్ నీలం కపూర్ స్థాపించారు. మన దేశంలో ఈ సంస్థ చీఫ్‌గా బింగి నరేందర్‌గౌడ్ వ్యవహరిస్తున్నారు.

ప్రశ్న: ఈ సంస్థకు ఏమైనా ఏజెన్సీ, బ్రాంచ్‌లు ఉన్నాయా? మీరు ఏ ఏజెన్సీ ద్వారా పని చేస్తున్నారు?

జ: సంస్థ ఒక్కటే. లండన్‌లోనే ఉంది. 170దేశాల్లో ఈ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్ సంస్థ ఉంది. మన దేశంలో మాత్రం సంస్థ చీఫ్ ఒక్కరే ఉంటారు. ఇక జిల్లాలకు కో ఆర్డినేటర్లు ఉంటారు.

ప్రశ్న: ఈ వండర్ బుక్ ఆఫ్ రికార్డు సంస్థలో ఎందుకు చేయాలనిపించింది?

జ: రవీంద్రభారతిలో గిన్నిస్ బుక్ రికార్డులో శిష్యురాలిగా, గురువుగా నాలుగుసార్లు అవకాశం పొందాను. నేను ఒక్కదానినే తీసుకోవడం కాదు ఈ ప్రాంతంలో ఎంతో కళాకారులు ఉన్నారు. వారికి కూడా ప్రోత్సాహం కావాలని, వారు కూడా రికార్డులు పొందాలని ఆలోచనతో ఈ సంస్థలో అవకాశం రాగానే అందుకున్నాను.

ప్రశ్న: ఇప్పటి వరకు ఎన్ని కార్యక్రమాలను రికార్డు చేశారు?

జ: ఇప్పటి వరకు12 కార్యక్రమాలను రికార్డు చేశాను. మొదటి రికార్డును గోదావరిఖనికి చెందిన రాకెట్స్ డ్యాన్స్ ఇన్స్టిట్యూట్ నిర్వాహకుడు గౌరేష్ ట్యూబ్‌లైట్లు తినడంతోపాటు నాన్‌స్టాప్ భరతనాట్యం, వరంగల్‌లో ఆయుర్వేద వైద్యుడు మూడు లక్షల మందికి ఉచిత వైద్యం అందించడం, 3.7 కిలోమీటర్ల పొడవు గల జాతీయ జెండా ప్రదర్శన ఇలా ఎన్నో వండర్ రికార్డులో చోటు పొందాయి.

ప్రశ్న: రికార్డు చేయాలంటే ప్రాథమికంగా మీకు ఇవ్వాల్సిన సమాచారం ఏమిటి? ఎవరికి ఇవ్వాలి?

జ: రికార్డు చేయడానికి ఎవరైనా చేయవచ్చు. అందుకు వాళ్లు చేయాలనుకుంటున్న అంశంపై వచ్చి కలిసి సమాచారం ఇవ్వాలి. అంతకు ముందే ఎవరైనా చేసి ఉంటే విషయం చెబుతాం. దానికంటే అదనంగా బ్రేక్ చేస్తే రికార్డు చేస్తాం. ఒక నెల ముందు దరఖాస్తు చేసుకోవాలి.

ప్రశ్న: రికార్డుతో ప్రయోజనం ఏమిటి?

జ: కళాకారులకు అవార్డు, రివార్డులే గుర్తింపు. ఏ ప్ర యోజనం కోసం కళ తాపత్రయపడదు. దాగిన్న కళలు, ప్రతిభను వెలికితీయడమే రికార్డు పని. దాంతో సమాజంలో గుర్తింపు. అంతే.!

ప్రశ్న: కో ఆర్డినేటర్‌గా మీ పరిధి?

జ: పరిధి ఏమి లేదు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాతో పాటు ఎక్కడ రికార్డు అంశాలు ఉంటే సంస్థ వెళ్లమన్న ప్రాంతానికి వెళ్లి రికార్డు చేస్తాం.

ప్రశ్న: కో ఆర్డినేటర్‌గా కాకుండా ఇంకా ఏమైనా?

జ: దశాబ్దన్నరకుపైగా నాట్య కళాకారిణిగా ప్రదర్శనలు ఇవ్వడంతోపాటు కూచిపూడిలో ఎంతో మందికి శిక్షణ ఇస్తున్నాను. కూచిపూడిలో అమెరికా కాలిఫోరియా యూనివర్సిటీ అనుబంధ సంస్థ యునైటెడ్ టియోలాజికల్ యూనివర్సిటీ నుంచి భారతీయ సంస్కృతి, సాంప్రదాయాల్లో కూచిపూడి ప్రత్యేకతలతో డాక్టరేట్ అందుకున్నాను. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత మొదటి మహిళా డాక్టరేట్ పొందడం సంతోషం. ఇక వండర్ బుక్ ఆఫ్ రికార్డుతో పాటు ఇటీవలనే జూనియర్ బుక్ ఆఫ్ రికార్డు కో ఆర్డినేటర్‌గా కూడా అవకాశం వచ్చింది.

ప్రశ్న:మీ కుటుంబ నేపథ్యం?

జ: మాది రామగుండం. నాకు ఇద్దరు అక్కలు, ఒక అన్న. నాన్న చిన్నతనంలో చనిపోయారు. అలా ఆర్థికంగా ఇబ్బందులు పడ్డాం. భర్త మార్కెటింగ్ చేస్తారు. నాకు ఒక బాబు. కూచిపూడి, భరతనాట్యంలో శిక్షణ ఇస్తున్నాను.





బీమా పాలసీ తీసుకుంటున్నారా..!

● చిన్న చిన్న తప్పులతో క్లెయిమ్‌ల తిరస్కరణ ● జాగ్రత్తలు తీసుకుంటే మేలంటున్న నిపుణులు

మీ కోసం

జగిత్యాల అర్బన్: భవిష్యత్‌లో కుటుంబానికి ఆర్థికంగా అండగా ఉండేందుకు బీమా పాలసీలు తీసుకుంటుంటారు. క్లెయిమ్‌ల సందర్భంలో కొన్ని తిరస్కరణకు గురవుతుంటాయి. బీమా కంపెనీలు ఇన్సూరెన్స్ క్లెయిమ్‌లను తిరస్కరించేందుకు చట్టబద్ధమైన కారణాలు ఉంటాయి. బీమా చేసిన వారు క్లెయిమ్‌లు తిరస్కరణకు గురికాకుండా కొన్ని జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంటుంది.

ఫారంలో పూర్తి వివరాలు నింపాలి...

చాలా మంది పాలసీదారులు తమ పాలసీ దరఖాస్తును సొంతంగా నింపకుండా బీమా ఏజెంట్లకే వదిలేస్తుంటారు. ఇలా చేయడం సరికాదు. దరఖాస్తులో పూర్తి వివరాలు ఇవ్వకపోతే క్లెయిమ్‌ల సందర్భంలో ఇబ్బందులు ఎదురవుతాయి.

సమాచారం దాచి పెట్టవద్దు..

పాలసీ దరఖాస్తులో పొందుపరిచే ప్రతి సమాచారం కీలకమే. దీని ఆధారంగానే బీమా కంపెనీలు ప్రీమియం నిర్ణయిస్తుంటాయి. మీ వయస్సు, వృత్తి, ధూమపానం, మద్యపాన సేవన అలవాట్లు, అప్పటికే ఉన్న రుగ్మతలు, కుటుంబ ఆరోగ్య సమస్యలు, ఇతరత్ర పాలసీ సమాచారం మొదలైనవన్నీ కూడా పొందుపర్చాలి. లేదంటే క్లెయిమ్ రిజెక్ట్ కావడానికి కూడా ఇవి కారణంగా మారవచ్చు.

పాలసీ రెన్యూవల్...

యాక్టివ్‌గా ఉన్న పాలసీ క్లెయిమ్‌లను మాత్రమే బీమా సంస్థలు చెల్లిస్తాయి. అంతేకాదు ప్రీమియం గడువులోగా చెల్లించాలి. లేదంటే పాలసీ లాప్స్ అయిపోయిందన్న కారణాలతో క్లెయిమ్‌లు తిరస్కరణకు గురయ్యే అవకాశం ఉంటుంది.

నామినీ వివరాలు అప్‌డేట్‌గా ఉండాలి..

సాధారణంగా పెళ్లికి ముందు ఉండే పాలసీల్లో తల్లిదండ్రులనే నామినీలుగా పేర్కొంటారు. అయితే పెళ్లి జరిగిన తర్వాత జీవిత భాగస్వామి పేరును కూడా చేర్చడం ఉత్తమం. ఇలా చేయడం వల్ల భవిష్యత్‌లో జరిగే చెల్లింపుల సమయంలో ఎలాంటి ఇబ్బందులు ఉండవు.



క్లెయిమ్‌లు ఫైల్ చేయడంలో జాప్యం వద్దు...

క్లెయిమ్‌లను ఫైల్ చేయడంలో ఏమాత్రం జాప్యం చేయకూడదు. ఇది పలు సందేహాలకు దారి తీస్తుంది. సాదారనంగా బీమా కంపెనీలు క్లెయిమ్ విషయంలో సహాయం చేసేందుకు ఒక అధికారిని నియమిస్తాయి. పాలసీదారు తాను తీసుకున్న పాలసీ గురించి పూర్తిగా తెలుసుకోవాలి. ఏజెంట్ కాంటాక్ట్ నెంబర్, బీమా సంస్థ గురించి, క్లెయిమ్‌కు అవసరమైన అన్ని రకాల పత్రాలు, పూర్తి సమాచారాన్ని నామినీలకు తెలియజేయడం ఉత్తమం.





బీమా పాలసీలపై అవగాహన పెంచుకోవాలి...

ఏవీఎల్ఎన్ చారి, ఎల్ఐసీ డెవలప్‌మెంట్ అఫీసర్, జగిత్యాల.



బీమా పాలసీలను తీసుకునేటప్పుడు ప్రతి ఒక్కరు వాటిపై అవగాహన పెంచుకోవాలి. తీసుకునే పాలసీ గురించి ముందుగానే తెలుసుకోవాలి. పాలసీ వివరాలను తప్పని సరిగా నామినీకి తెలియజేయాలి. పాలసీని పూర్తిగా అర్థం చేసుకుని తీసుకుంటే భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా మార్చుకోవచ్చు.



పల్లెల్లో మొదలైన 'పంచాయితీ'

● ముగిసిన సర్పంచ్‌ల నాలుగేళ్ల పాలన ● ఉపసర్పంచ్ స్థానాలకు అవిశ్వాస బెడద
● పల్లెల్లో జోరందుకున్న రాజకీయాలు ● రాబోయే ఎన్నికల్లో చక్రం తిప్పేందుకు వ్యూహం

వేములవాడ టౌన్ : గ్రామీణ ప్రాంతంలో రాజకీయాలు జోరందుకున్నాయి. సర్పంచ్‌ల పదవీ కాలం నాలుగు సంవత్సరాలు పూర్తికావడంతో పంచాయతీల్లో అవిశ్వాస తీర్మానాలు పెట్టేందుకు రాజ్యాంగబద్ద హక్కు లభించింది. అయితే ప్రజల ద్వారా నేరుగా ఎన్నికైన సర్పంచ్‌లపై అవిశ్వాసం పెట్టే వీలులేదు. కానీ వార్డు సభ్యుల ద్వారా ఎన్నికైన ఉపసర్పంచ్‌పై మాత్రం అవిశ్వాసం పెట్టే అవకాశం వార్డు సభ్యులకు దక్కుతోంది. దీంతో ఇన్నాళ్లు ఏ లొల్లి లేకుండా ఉన్న పల్లెల్లో అవిశ్వాస తీర్మానాలు జోరందుకున్నాయి.

తాజాగా వేములవాడ మండలం నాంపెల్లి గ్రామపంచాయతీలో ఉపసర్పంచ్ దండుగుల నాంపెల్లిపై వార్డు సభ్యులు అవిశ్వాస తీర్మానం పెట్టారు. దీంతో నాంపెల్లి రాజకీయాలు రసవత్తరంగా మారాయి. వేములవాడ మండలంలో 28 గ్రామపంచాయతీలు వున్నాయి. 28 గ్రామ పంచాయతీలకుగాను సర్పంచ్, ఉపసర్పంచ్‌ల పాలకవర్గం కొనసాగుతున్నాయి. గతంలో రెండున్నరేళ్లు పూర్తి చేసుకుంటేనే అవిశ్వాస తీర్మానం పెట్టేవారు. కానీ 2004లో నాలుగు సంవత్సరాల వరకు అవిశ్వాసం పెట్టొరాదు అనే నిబంధనలు తీసుకువచ్చారు. గ్రామ పంచాయతీల్లో చీటికి మాటికి అవిశ్వాసం పెడితే అభివృద్ధి గాడితప్పుతుందన్న ఆలోచనతో దాన్ని కాస్త నాలుగేళ్లకు పొడిగించారు. నాలుగేళ్ల పూర్తిఅయిన తర్వాతే అవిశ్వాసం పెట్టేలా కొత్త చట్టం ప్రవేశపెట్టారు.


అవిశ్వాసం పెట్టే తీరు...

